

2వ పేజీలో...

## సత్తుపల్లి ట్రంకు ద్వారా ఐదు నియోజకవర్గాలకు

# సాగునీరు

యాతాల కుంట టన్నెల్ త్వరగా పూర్తి చేయండి

ఏ సమస్యలైనా కలెక్టర్లతో పరిష్కరించుకోండి

లోకల్ సమస్యలు ఎమ్మెల్యేలతో చేసుకోండి

అధికారుల సమీక్షలో మంత్రి తుమ్మల

సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 10, మే 2025 16 పేజీలు






# ఖాకీ నీడలో..పేకాట పాపారావులు

నా బెల్ట్ మీద ఉన్న ఈ మూడు సింహాలు న్యాయానికి, నీతికి, ధర్మానికి ప్రతిరూపాలైతే... కనిపించని ఆ నాలుగో సింహమేరా పోలీస్ అనే ఓ తెలుగు సినిమాలోని పాపులర్ డైలాగ్ ఇప్పటికీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో చాలా ఫేమస్.ఆ రీల్ స్టోరీలో సంఘ విద్రోహ శక్తులను మట్టి కరిపించిన పోలీస్ పాత్రకి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కానీ ఈ ఇక్కడ ఒక ఖాకీ అధర్మానికి, జూదానికి అండగా ఉంటూ వాటి ప్రతిరూపానికి కనిపించని నాలుగో సింహంలా తయారయ్యాడని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందిన పోలీస్ శాఖలోని కొందరి పనితీరుతో ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. కానీ పినపాక నియోజకవర్గం లోని ఓ ఖాకీ క్రమశిక్షణ,నీతి,నిజాయితీ, నిబద్ధతను పక్కన పెట్టి పేకాటరాయుల్లకు గొడుగు పడుతున్నాడని పుకార్లు షికారు చేస్తున్నాయి.ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాల్సిన ఈ ఖాకీ లాఠీ పక్కన పెట్టి లూటీకి తెర లేపాడని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ప్రభాతవార్త :

పేకాట అడ్డాలకు ఆయనే కింగ్

పినపాక నియోజకవర్గంలో మూడు ముక్కలాట జోరు

కరెన్సీ నోట్లుంటే.. ఎంతటి కరప్షన్ కైన సిద్ధం

నెలవారి వసూళ్ల దందాలో ఆయన ముందంజ

సార్ తీరుతో సామాన్య ప్రజల జేబుకు చిల్లు

కనిపించని ఆ నాలుగో సింహం కరప్షన్ పై నిఘా వర్గాలు ఆరా

## కాసుల కోసం కర్తవ్యం మరచిన ఖాకీ

కరెన్సీ కట్టల కోసం కర్తవ్యాన్ని పక్కకు పెట్టి అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి పేకాట,ఇసుక దందా సెటిల్మెంట్లలో తల దూర్చాడనే విశ్వసనీయ సమాచారంతో ఆ శాఖలోని నిఘా వర్గాలు సైతం ఆరా తీస్తున్నాయని విశ్వసనీయ సమాచారం. పేకాట నడిపే స్థావరాల నిర్వాహకుల నుండి కరెన్సీ కట్టలు నెలవారీగా ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నాడని వినికిడి.

నిత్యం వందల మంది ప్రయాణించే ఆ జంక్షన్లో ఉన్న పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల నిత్యం లిక్కర్ బెల్ట్ షాపులలో ఏరులై పారుతుంది. జంక్షన్లో పుట్టగొడుగులలా వెలిసిన

2 లో..



2 లో..

# సరిహద్దు తగాదాలు.. తేల్చండి

పేట గిరిజనులకు పట్టాలివ్వండి

రెవెన్యూ-అటవీశాఖల సమన్వయమెప్పుడు

35వేల ఎకరాల సాగు భూమికి మోక్షంలేదా

కన్నాయగూడెం సమస్య పరిష్కారమైనట్లేనా

తక్షణం స్పందించాలని ఆదివాసీల డిమాండ్

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తరాలు మారుతున్నా చాలామంది ఆదివాసీల తల రాతలు మారడం లేదు. దశాబ్దాల తరబడి పేరుకి సాగులో ఉన్నా.,వాళ్ళకి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. 2018-2023 సంవత్సరాల మధ్యన ప్రధానంగా రూ.లక్షల రైతుబంధు కోల్పోయారు. ఓ బ్యాంకు రుణానికి నోచుకోలేదు. అసలు వీళ్ళని ప్రభుత్వాలు మనుషుల్లానే చూడటంలేదంటే అతిశయోక్తి కానేకాదు. ఈ భూములు రెవెన్యూవో లేక అటవీశాఖవో తేల్చకుండా దశాబ్దాల తరబడి సమస్యని



2వ పేజీలో...

# భద్రాచలానికి ఉప ఎన్నికలు రావడం ఖాయం

రాయల శేషగిరిరావును కాంగ్రెస్ ప్రభుత్వమే వేధించింది

మాజీ మంత్రులు కేటీఆర్, పువ్వాడ..

తల్లాడ, మే 09, ప్రభాతవార్త

డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు నిరంతర రైతాంగ శ్రమలపై శ్రమించి డిసిఎంఎస్ చైర్మన్‌కు వన్నె తెచ్చారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేషగిరిరావు జీవితాంతం విలక్షణమైన రాజకీయాలు చేశారని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక శేషగిరిరావు

# చర్చలపై ప్రధాన పార్టీలు ప్రస్తావించడం హర్షణీయం

కృతజ్ఞతగా మా నుంచి 6 నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తున్నాం

-మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్

చర్ల, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం లో ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, ప్రజాసంఘాలు, మెజార్టీ రాజకీయ పార్టీలు కలిసి మావోయిస్టు పార్టీకు, ప్రభుత్వానికి నడుమ శాంతి చర్చలు జరపాలనే డిమాండ్‌ను ప్రముఖంగా చేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని మా నుంచి 6 నెలల వరకు కాల్పుల విరమణను పాటిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

2వ పేజీలో...

## ఖాకీ నీడలో... పేకాట పాపారావులు

**(మొదటి పేజీ తరువాయి..)**

బెల్ట్ షాపులనుండి ముడుపులు గట్టిగానే గుంజుతున్నాడని సమాచారం.లిక్కర్ సిండికేట్ మాఫియాతో రింగ్ మాస్టారుగా మారాడని ఆరోపణల పై నిఘా వర్గాలు దృష్టి సారిస్తే మరింత సమాచారం లభించే ఆస్కారం ఉంది.స్టేషన్ పరిధిలో ఉన్న వాగు నుండి ఇసుక దందా పగలు,రాత్రి తేడా లేకుండా సాగుతోంది. ట్రాక్టర్ల నుంచి వాహనానికి ఒక్కో రేటు విధించి వసూళ్లు దండుకుంటున్నారని, ఆ ఖాకీ కనుసన్నల్లోనే ఈ ఇసుక దందా సాగుతోందా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో రోజురోజుకి హెచ్చుమీరుతున్న పేకాట పాపారాయుళ్ల మూడు ముక్కలాటకి ఈ ఖాకీ కొండంత అండగా ఉన్నట్టు తెలుస్తోంది. ఓ ప్రముఖ రాజకీయ నాయకులు ఈ వ్యవహారం అంతా దగ్గరుండి చక్కబెడుతున్నట్లు సమాచారం. ఆ పరిధిలో ఉన్న పోలీసులకు అన్నీ తెలిసినా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే పుకార్లు వినబడుతున్నాయి. ఈ అక్రమ వ్యవహారాల్లో ఆయనే ముందస్తు సమాచారం ఇచ్చి దాడులు జరగకుండా కాపాడుతున్నారన్ననే అంశం ప్రచారంలో ఉంది. ఆ ఒక్కడి కాసుల కక్కుర్తి వల్ల ఆ శాఖకి మాయని మచ్చ పడుతోంది. ఇలాంటి వారి వ్యవహార శైలి వల్ల ఆ శాఖ గాడి తప్పుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించకపోతే కిందిస్థాయిలో పరిస్థితులు చేజారే ప్రమాదముందని నియోజకవర్గంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.నిబంధనలు విస్మరించి ఇష్టారాజ్యగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.ఉన్నత స్థాయి అధికారులంటే ఆ ఖాకీకి భయం లేకుండా పోయిందనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ఎస్పీ ఈ అక్రమాలపై నిఘా వర్గాల సమాచారంతో ఆ స్టేషన్లో ప్రక్షాళన చేపడితే తప్ప అక్కడ వ్యవస్థ దారికి వచ్చేలా లేదని ప్రజలలో చర్చ జరుగుతోంది.

## సరిహద్దు తగాదాలు తేల్చండి

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్న దుష్ఫలితంగా ఈరోజీ దుస్థితి దాపురించింది. ఈరెండు శాఖలూ ఎటూ తేల్చవు. సమస్య పరిష్కారం కాదు. సాగులో ఉన్నవారికి రెవెన్యూ రికార్డులు ఉండవు. ఇంత అనాగరిక జీవితాలు దేశంలో ఎక్కడా ఉండవేమో అనిపిస్తుంది. దీనికి సంబంధించి సమగ్ర సమాచారం ఈవిధంగా ఉన్నది

**35వేల ఎకరాల లెక్క తేలాలి**

అశ్వారావుపేట మండలంలోని 7 రెవెన్యూ గ్రామాల పరిధిలో మొత్తం 35345.14 ఎకరాల విస్తీర్ణంలో తరతరాలుగా అనేక గిరిజన కుటుంబాలు సాగు చేసుకుంటూ బతుకుతున్నాయి. ఐతే రెవెన్యూ-అటవీ శాఖల మధ్యన తెగని గణాంకాలతో వీళ్ళందరికీ రికార్డులు లేకుండా పోయిన వివరాలిలా ఉన్నాయి. అశ్వారావుపేట మండలంలోని కన్నాయగూడెం రెవెన్యూ విలేజ్ సర్వే నెంబర్: 152 లో మొత్తం భూమి 28977.37 ఉంటే ఇందులో రెవెన్యూవారు 3370.3 ఎకరాలు తమదంటున్నారు. అలానే అటవీశాఖ 25607.07 ఎకరాలకు క్లయిం చేస్తున్నారు. ఇద్దరిమధ్యన వివాదమున్నది 28977.07 ఎకరాలు. జాయింట్ సర్వే ఎప్పుడో పూర్తయినా సమస్యకు పరిష్కారం ఉండనేఉండదు. అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్:911లో మొత్తం భూమి 3760.19, ఐతే రెవెన్యూ 823.23-అటవీశాఖ 3496.33 ఎకరాలు క్లయిమ్ చేస్తున్నారు. ఇద్దరి మధ్యన వివాదం 559.37ఎకరాలు. ఇదే మండలం వేదాంతపురం గ్రామంలో సర్వే నెంబర్: 122 లో మొత్తం 3957.06 ఎకరాలైతే ఇందులో రెవెన్యూ 185.17 ఎకరాలు, అటవీశాఖ 3786 ఎకరాలు క్లయిమ్ చేస్తుండగా ఇద్దరి మధ్యన 115 ఎకరాల వివాదం ఉంది. దురదపాడు సర్వే నెంబర్: 54లో మొత్తం 2582.10 ఎకరాలుంటే ఇందులో రెవెన్యూకి ఇక్కడేమీ లేదు. అటవీశాఖ 6082 ఎకరాలు ఇద్దరి మధ్యన వివాదం 3500 ఉంది. దీని ఆర్ఓఆర్ విస్తీర్ణం అందుబాటులో లేదని తెలుస్తున్నది. కావడిగుండ్ల గ్రామంలో సర్వే నెంబర్:24 లో మొత్తం విస్తీర్ణం 0.11 గా రికార్డయింది. రెవెన్యూ ఇదే 0.11 ని క్లయిమ్ చేస్తుండగా, అటవీశాఖ 814 ఎకరాలు తమదంటున్నది. ఇక్కడా ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం అందుబాటులో లేదు. రామన్నగూడెం సర్వే నెంబర్లు 30,36,39 ల్లో మొత్తం ఉన్నది 1039.39. రెవెన్యూవారు ఈ మొత్తాన్నీ క్లయిం చేస్తుంటే అటవీశాఖ వారు ఇందులో 573.20 తమదంటున్నారు. జాయింట్ సర్వే చేయడానికి ఇక్కడి గ్రామస్థులు సహకరించడంలేదని నివేదికలో పొందుపరిచారు. అదే విధంగా ఆసుపాక రెవెన్యూగ్రామంలో కూడా సర్వే నెంబర్లు 40,41ల్లో 550 ఎకరాల దాకా సమస్య పరిష్కారం కావడంలేదు. ఇక్కడా ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం అందుబాటులో లేదని అధికారులే చెబుతున్నారు. మరి ఈ సమస్యలకు పరిష్కారమెప్పుడు దొరుకుతుంది. జాయింట్ సర్వే ఫలితాలు అక్కరకు వచ్చేదెప్పుడు

**అశ్వారావుపేట సమస్య పరిష్కారమైందని కలెక్టర్ చెప్పారు**

ఐతే అశ్వారావుపేట-కన్నాయగూడెం గ్రామాల్లో దశాబ్దాల కాలంగా పేరుకుపోయి ఉన్న గిరిజన భూవివాదాల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్‌పాటిల్ మొన్నీమధ్యన ప్రకటించారు.

కన్నాయగూడెం సర్వే నెంబర్: 152 అలానే అశ్వారావుపేట రెవెన్యూ విలేజ్ సర్వే నెంబర్:911 ల్లో పట్టాలు లేకుండా అవస్థలు పడుతున్న వందల కుటుంబాలకు మోక్షం కలిగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈరెండు గ్రామాల్లోని సమస్య చాలా ఏళ్ళుగా నలుగుతున్నది. ఎందరో మంత్రులకు గతంలో బాధితులు గోడు చెప్పుకున్నా ఫలితం లేకపోయింది. ఈక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక శ్రీనివాసరెడ్డి రెవెన్యూ మంత్రి అయ్యాక నియోజకవర్గ సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్ నేతృత్వంలో దీనిపై కసరత్తు జరిగింది.

అనేక ప్రయత్నాల ఫలితంగా ఈరోజు ఈ ప్రధాన సమస్యకు దాదాపు పరిష్కారం దొరికినట్లే. ఈమేరకు వందలకుటుంబాల రైతులు మంత్రికి ధన్యవాదాలర్పిస్తున్నారు. భూమ్మీద వాస్తవ సాగులో ఎవరున్నారో ప్రత్యక్షంగా చూసిన తరువాతే రెవెన్యూ రికార్డులు ఇస్తామని తహశీల్దార్ వనం కృష్ణప్రసాద్ ప్రభాతవార్తకు చెప్పారు. ఇదే విధంగా మండలంలోని తత్తిమా రెవెన్యూ గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యను కూడా పరిష్కరించి పేదలకు పట్టాలు ఇవ్వాలని బాధితులంతా కోరుతున్నారు.

## భద్రాచలం అసెంబ్లికు ఉప ఎన్నిక రావడం ఖాయం

**(మొదటి పేజీ తరువాయి..)**

డిసిఎంఎస్ చైర్మన్ నియమించడం జరిగిందని గుర్తు చేశారు. పెహల్గామ్ ఉద్రిక్తతల నేపథ్యంలో తన హెలికాప్టర్‌కు అనుమతి వస్తుందో రాదో అని ఆందోళనతో ఉండగా అధికారులు అనుమతి ఇవ్వడంతో తాను మిట్టపల్లి రావడం జరిగిందని గుర్తు చేస్తూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా రైతాంగ సమస్యల కోసం కృషిచేయడం లేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖా మంత్రి, నెంబర్ 2 మంత్రి ఉన్నా సమస్యలను పరిష్కరించకపోవడంతో ధాన్యం బస్తాలు రోడ్ల వెంట తడిసి ముద్దవుతున్నాయని, మిల్లర్లు కొనుగోలు చేసినా ధాన్యం బస్తాలు దింపుకోవడం లేదని ఎద్దేవా చేశారు. భద్రాచలం అసెంబ్లి ఉప ఎన్నిక త్వరలో రానుందని, ఆ ఎన్నికకు ముందే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లో ఉండి పోరాటాలు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఎంపిటిసి, జట్పిటిసి, స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుందని పోటీ చేయాలనుకునే అభ్యర్ధులు ప్రజల్లోనే ఉండాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకూ అసెంబ్లిలో లేదా బహిరంగ సభల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తునూ ఉంటామని, భద్రాచలం శ్రీ సీతారాములు వారి సాక్షిగా పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన ప్రాజెక్టు కూడా సరిగా ఉపయోగపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పది సంవత్సరాల హయాంలో ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిర్విరామ కృషిచేశారని, కార్యకర్తలకు మాత్రం పార్టీపై అసంతృప్తి పెరగడంతో మాయ మాటలకు ఆకర్షితులై కాంగ్రెస్‌కు ఓట్లేసి బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని అన్నారు.

**రాయల శేషగిరిరావును ప్రభుత్వమే మానసికంగా వేధించింది... మాజీ మంత్రి పువ్వాడ అజయ్...**

డిసిఎంఎస్ చైర్మన్‌గా ఉన్న రాయల శేషగిరిరావును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మనో వేదనకు గురిచేసి చనిపోయే విధంగా చేసిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రాయల శేషగిరిరావు విలక్షణమైన నాయకుడు అని, ఎంపిపి పదవి చేసినా ఎమ్మెల్యే కావాల్సి ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాయల శేషగిరిరావుకు డిసిఎంఎస్ పదవి కట్టబెడితే ఆయన్ను పదవి నుండి తొలగించగా, కోర్టు తొలగించవద్దని ఆదేశించినా పట్టించుకోకుండా మనో వేధనకు గురిచేసి అవమానించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూధనరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యా మాట్లాడుతూ శేషగిరిరావు డిసిఎంఎస్ చైర్మన్‌గా ఉండగా మిల్లు నిర్మాణం చేస్తుండగా పనులు నిలిపివేసిందని, శేషగిరి మరణం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని గుర్తు చేశారు. శేషగిరి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, లింగాల కమల్‌రాజ్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దిరిశాల ప్రమీల, దిరిశాల దాసూరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## సత్తుపల్లి ట్రంకు ద్వారా ఐదు నియోజకవర్గాలకు సాగునీరు

**సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త**

సీతారామ ఎత్తిపోతల పథకం మండల పరిధిలోని యాతాలకుంట వద్ద నిర్మించే టన్నెల్ పనులు 4 నెలల్లో!!పూర్తి చేస్తే ఐదు నియోజకవర్గాల రైతాంగానికి గోదావరి జలాలను పుష్కలంగా అందించవచ్చని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి మండలం యాతాలకుంటలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను శుక్రవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు ముజమ్మిల్ ఖాన్, జితేష్ వి. పాటిల్ లు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యే లు మట్టా రాగమయి దయానంద్ జారే ఆదినారాయణ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, ఇప్పటివరకు 101 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నామని, రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేసుకొని రాబోయే వానాకాలం దుమ్ముగూడెం ఆనకట్టకు గోదావరి నీరు రాగానే వైరా ప్రాజెక్టుకు, పినపాక నియోజకవర్గం తుమ్మలపల్లి వద్ద మారేడుపాక ఎత్తిపోతల పథకం ప్రారంభించి 25 వేల ఎకరాల ఆయకట్టు, కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని చెరువులకు నీళ్ళు వదిలేటట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.సత్తుపల్లి ట్రంక్ టన్నెల్ 1.8 కిలోమీటర్లకు గాను 1.2 కిలో మీటర్లు పూర్తయిందని, పెండింగ్ ఉన్న 600 మీటర్ల పనులు 4 నెలల్లో పూర్తి చేస్తే దీని ద్వారా సత్తుపల్లి అశ్వారావుపేట వైరా పెనపాక కొత్తగూడెం నియోజకవర్గాల రైతాంగానికి సాగినీరు అందించవచ్చని అప్పటి లోపు అవసరమైన అక్వాడెట్ లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే రెండు జిల్లాల కలెక్టర్లతో అధికారులు పరిష్కరించుకోవాలని, లోకల్ సమస్యలు శాసనసభ్యులతో సమన్వయం చేసుకుంటూ చేసుకోవాలని అన్నారు. అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అధికారులను కోరారు.వానాకాలం పంట సమయంలో గోదావరి జలాలు రైతులకు ఉపయోగపడాలని, ప్రభుత్వం రాజీవ్ కెనాల్, యాతాలకుంటపై చేసిన ఖర్చు సద్వినియోగం కావాలని తుమ్మల అన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు సస్యశ్యామలం కావాలనే ఆకాంక్షతో ఈ ప్రాజెక్టు చేపట్టామని, దీనిని పూర్తి చేయాలని నా చిరకాల కోరిక అని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.సత్తుపల్లి, పినపాక, మధిర, వైరా, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ సంవత్సరమే సాగునీరు అందాలని అన్నారు. వైరా ప్రాజెక్టు క్రింద లక్ష 30 వేల ఎకరాల ఆయకట్టు!!స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. నాగార్జునసాగర్ నీళ్ల రాకపోయినా రైతులకు ఇక ఇబ్బంది ఉండదని అన్నారు.సీతారామ ప్రధాన కాలువ శుభ్రం చేయాలని, నీరు వదిలితే త్వరగా వైరా ప్రాజెక్టులోకి నీళ్ల వెళ్లేలా చూసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు వచ్చిన కలెక్టర్ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. ప్రతి సమస్య వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అటవీ అభ్యంతరాలు, భూసేకరణ, లీగల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఇర్రిగేషన్ సిఇ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవోఎల్. రాజేందర్ గౌడ్, ఇరిగేషన్ ఈ ఈ సురేష్ బాబు డి ఈ చంద్రశేఖర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చలపై ప్రధాన పార్టీలు ప్రస్తావించడం హర్షణీయం

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. గత కొంతకాలంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కు, ప్రభుత్వానికి నడుమ శాంతి చర్చలు జరపాలనే డిమాండ్‌ను మొదట తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించారని, దానిలో భాగంగా శాంతి చర్చల కమిటీ ఏర్పడిందని, దేశ వ్యాప్తంగా కొన్ని వందల సంఘాలు, వ్యక్తులు, ప్రముఖులు, పార్టీలు ఇదే డిమాండ్‌ను చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ చర్చల విషయాన్ని పార్టీ అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని, సీపీఐ కగార్ ఆపరేషన్‌ను రద్దు చేసి శాంతి చర్చలు జరపాలని ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందని, ఈ కార్యక్రమాలలో మిగతా వామపక్ష పార్టీలన్ని పాల్గొన్నాయని, బీఆర్ఎస్ పార్టీ కూడా తమ రజితోత్సవ సభలో శాంతి చర్చలు జరపాలని తీర్మానం చేసిందని, కొద్ది రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా శాంతి చర్చలు పరపాలనే డిమాండ్‌ను చేశారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇదే డిమాండ్‌ను ప్రస్తావించారని, బీఆర్ఎస్ నాయకురాలు కవిత కూడా ఇదే డిమాండ్‌ను చేశారని, ఇది హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో ఇంకా అనేకమంది మేథావులు, ప్రముఖులు ఇదే విషయం మీద ప్రచారం చేస్తున్నారని, అన్ని వామపక్ష పార్టీలు ఇదే డిమాండ్ మీద పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారని, చర్చల ప్రక్రియ అనేది రాష్ట్రంలోను, దేశంలోను ఒక ప్రజాస్వామిక వాతావరణాన్ని తీసుకువచ్చే ప్రయత్నంగా అర్థం చేసుకోవాలని, ఈ ప్రయత్నాలకు సానుకూలతను కలిగించేందుకు మా నుంచి కాల్పుల విరమణను ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు.

# గోరక్షణ చట్టాలు అమలుచేయాలి గోవంశాన్ని రక్షించాలి

## - వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏసీపీకి వినతి

*జనగామ, మే 9 (ప్రభాతవార్త) :*



భారతీయ సంస్కృతిలో గోవు సకల దేవతా స్వరూపం, నిత్యం పూజింపబడే ప్రత్యక్ష దైవం, వ్యవసాయానికి గోవంశమే ఆధారం, ఇటువంటి గోవంశాన్ని విచ్చలవిడిగా వధించడం, అక్రమ రవాణా చేయడాన్ని ఆపడానికి పోలీస్ యంత్రాంగం కృషిచేయాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పండేరే చేతన్ నితిన్‌కి వినతిపత్రాన్ని సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ విభాగమైన గోవంశ రక్షణ సంవర్ధన సమితి, తెలంగాణ తరుపున గోవంశ హత్యా నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయడానికి ఆర్టికల్ 48నిబంధనలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1977, ది తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ కౌవ్ స్లాటర్ అండ్ ఆనిమల్ ప్రిసర్వేషన్ చట్టాన్ని అమలులోకి తీసుకురావడం, గోవధ శాలలను మూసివేయడం, గోవుల అక్రమ రవాణా ఆపివేయడం వంటి 16డిమాండ్లను పోలీస్ వారి ముందు ఉంచారు. ఇట్టి విజ్ఞాపనకు పోలీస్ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా గోవధ జరుగకుండా చర్యలు చేపడతామని, అక్రమ రవాణ అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్, గోరక్షా విభాగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలను నమ్మొద్దు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 9 (ప్రభాతవార్త) :*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త కొత్త కొటేషన్‌లతో రంగు రంగు ఫ్లెక్సీలతో పెద్దపెద్ద హోర్డింగ్‌లతో ఆకర్షించేలా ప్రైవేట్ విద్య సంస్థల మాయ ప్రచారాలను నమ్మి విద్యార్థులు తల్లిదండ్రులు మోసపోవద్దని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. శుక్రవారం రోజున ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు పరిమిషన్ లేకున్న కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ తీసుకుంటున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు. పుట్టగొడుగుల్లగా పుట్టుకోస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని మంద నరేష్ అన్నారు. కొత్త కొత్త కోర్సులతో విద్యార్థుల తల్లిదండ్రులనీ ఆకర్షించి ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్స్ చేయించుకొని తీరా తిరిగి చుస్తే ఆయా విద్యాసంస్థలలో అంతా డొల్ల అనేలా ఉన్నాయని విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టారాజ్యాంగ విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసులు చేస్తూ ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వేదిస్తున్న యాజమాన్యల మీద చర్యలు తీసుకోవాలని మందనరేష్ అన్నారు లక్షల్లో ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు చదువు చెప్పకపోవడంతో చాలా మంది విద్యార్థులలో జూనియర్ కాలేజీలో ఫెయిల్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తూ అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాల మీద చర్యలు తీసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఏబిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్, కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్, ఏబిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్, భద్రన్న, రమేష్, సాయి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, మే 9 (ప్రభాతవార్త) :*

2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు/ బాలికలకు) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ అండ్ కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డి.ఎస్.వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా హన్మకొండ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల(బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు, అలాగే పాలకుర్తి, పర్వతగిరి, ముడుచెక్కలపల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సంపేటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు గాను గిరిజన గిరిజనేతర బాల బాలికల నుంచి స్పాట్ కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారి వెంకన్న ప్రకటనలో పేర్కొన్నారు. గురుకులంలో ప్రవేశం పొందగోరు బాల బాలికలు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు) యాకూబ్‌పూర, వరంగల్‌లో ఈనెల 15వ తేదీనాడు కౌన్సిలింగ్ కోసం 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు ఒకసెట్ జిరాక్స్ తీసుకొని అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. మిగతా వివరాలకు 9490957296 సెల్‌ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలియచేశారు.

# ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 9 (ప్రభాతవార్త) :*



కేయూ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం దకినకందని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్‌సెక్రటరీ డా.పుల్లా శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లా జాకారంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ సమ్మక్క సారక్క గిరిజన యూనివర్శిటీ లోగో కమిటీలో సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కేయూ బయోటెక్నాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.తాడూరి శాస్త్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసం నారాయణకు దక్కిన గౌరవం యావత్ గిరిజన జాతులకు దక్కిన గౌరవమన్నారు. జాతీయ గిరిజన యూనివర్శిటీ అభివృద్ధికి ఆరాయణ పాత్ర కీలకమన్నారు. రానున్న రోజుల్లోనూ నారాయణ మరిన్ని కీలక పదవుల్లో రాణించాలని అభిలాషించారు. నారాయణ సేవలు అమోఘమన్నారు. ఈకార్యక్రమంలో కేయూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు సంగాల దయాకర్, కిరణ్‌కుమార్, బొక్క మొగిలి, దామెర ప్రకాష్, ప్రతాప్, డా.సంగాల ఎఫ్రామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభానికి పెద్దికి ఆహ్వానం

*నల్లబెల్లి, మే 9, (ప్రభాతవార్త)*



మండలంలోని నారక్కపేట గ్రామ ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ముదిరాజ్ కుల పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సిద్ధ, కృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు, మాజీ ఎంపిటిసి ఓదెల రవి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, ముత్యేని అశోక్, ముదిరాజ్ సంఘం సభ్యులు సిద్ధ రాంబాబు, కావటి శ్రీను, పెసరు కుమారస్వామి, సిద్ధ నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బాలిక అదృశ్యంపై కేసు నమోదు : ఎస్సై సైదా రాహుఫ్

*గుండాల, మే 9 (ప్రభాతవార్త) :*

మండల కేంద్రంలోని గుండాల తండా లో నివాసం ఉంటున్న మైనర్ బాలిక మిస్సింగ్ పై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సైదా రాహుఫ్ తెలిపారు. వల్లెపు ఐలయ్య కుమార్తె ఈ నెల 7న అర్ధరాత్రి నుండి కనబడుటలేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సమాచారం అందించాలని 8712682084 ఎస్సై తెలిపారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 26 మందికి జరిమానా

*కొత్తగూడెం లీగల్, మే 9 - (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 26 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ఐ టి.రాకేష్ కథనం ప్రకారం... వాహనాలు నడుపుతుండగా పదముగ్గురిని ఆపి బ్రెత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకోనగా జరిమానా విధించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్. ఐ. కె. నరేష్ కథనం ప్రకారం తొమ్మిది మంది (9) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ ఐ. జీవన్ రాజ్, ల పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా నల్లుగురు (4) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేటివ్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

# శిక్షణ శిబిరం విద్యార్థులకు అల్పాహారం

*నేరేడుచర్ల మే 9 (ప్రభాతవార్త)*

నేరేడుచర్లలోనిపిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో అల్పాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామిమాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా వికాసం పొందే అరుదైన అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు,ఈకార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్ పర్సన్ బట్టు మధు , క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, మాజీ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు,వెంకట రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శ్రీను, కీత కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాల్వ

*హుజూర్ నగర్ టౌన్, మే 9, (ప్రభాతవార్త) :*

గోపాలపురం గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కాల్వ వెంకటేశ్వర్లు ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హు జూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు నియా మక పత్రం అందజేశారు. శీనివాసరావు మాట్లాడు తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘూ న్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామా లలో బలోపేతం చేసే బీసీ సామాజిక ఉద్యమాన్ని ముందుకు నడుపుతామ న్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ యువత కమిటీలు కూడా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షు లు బొడ్డు గోవింద రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడె పు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి కర్నేకృష్ణ, ఒరుగంటి మధు, శెట్టి శ్రీనివాస్, క్రాంతి, బాలు, పారేపల్లి నరసింహారావు, తంగిళ్ళపల్లి చారి, పాల్గొన్నారు.

# అర్హులకు అందని సంక్షేమ ఫలాలు

**-రాజకీయ జోక్యంతో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
**-వందలాదిమందితో ఎండిఓ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు ఎండిఓ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించి పార్టీ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో అన్ని వార్డులలో సర్వే నిర్వహించడం జరిగిందని వచ్చిన సమస్యలను ప్రజలను కదిలించి వారి సమక్షంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న పద్ధతుల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని అనర్హులకు ఇల్లు మంజూరు అవుతున్నాయని ఆరోపించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సొంత స్థలం లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఫించన్లు కొత్తగా ఇవ్వలేదని, ప్రభుత్వం మారిన అదే పరిస్థితి కొనసాగుతోందని నేటికీ కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మంజూరు కాకపోవటం దారుణమని అన్నారు. అనేకమంది పేదలకు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదని అన్నారు. భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా కరకట్ట ఎత్తు పెంచి పొడిగించి పటిష్ఠ పరచాలని అందుకు జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు కృషి చేయాలని అన్నారు. సుభాష్ నగర్ శివారులో పొడిగిస్తున్న కరకట్ట పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో శివారు కాలనీలలో కరెంటు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు వేయాలని అన్నారు. రామాలయం దగ్గరలో కరకట్టపై చెత్త డంపింగ్ యార్డ్ ను తక్షణమే పట్టణ శివారు ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి .సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఉస్తేలా జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్. భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్, డి. రాఘవయ్య, కొలగాని రమేష్, డి .కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ పోలీసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ ట్రాఫిక్ స్టేషన్ నందు శుక్ర వారం సాయంత్రం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ ఎండాకాలంలో వడగాలులు నుంచి దప్పిక నుంచి రక్షణ కొరకు 30 లీటర్లకు సరిపడా ఓఆర్ఎస్ పౌడర్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పరిమి సోమశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఔషధ తనిఖీ అధికారి సీ.హెచ్.సంపత్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, పట్టణ కెమిస్ట్ సభ్యులు పాల్గొనగా ఓఆర్ఎస్ ప్యాకెట్లకు రత్న ఫార్మా నాగబాబు సహకారం అందజేశారు.

## ఈ నెల 12న ఉచిత నేత్రవైద్యశిబిరం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :




భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఈ నెల 12న సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు కలిగినటువంటి వారిని వరంగల్ ఆసుపత్రికి వారి సొంత వాహనములలో తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని, అంతేకాక వారికి ఉచిత మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తారని, కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాలని తెలియజేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ,హెల్త్ కార్డు కలిగిన పోలీసులు, జర్నలిస్టులు, హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులేనని, ఉచిత పరీక్షలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులని తెలియజేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఎస్ రాజబాబు, చంద్ర సుబ్బయ్య, చౌదరి, మాదిరెడ్డి రామ్మోహనరావు, టి.శివ ప్రసాద్, మురళీకృష్ణ, కిషన్ రావు, ఏఎస్ఐ నరసింహారావు, ఐ వి సత్యనారాయణ, వీరభద్రరావు, అక్కయ్య, పంపన సత్యనారాయణ, చుక్కా రాంబాబు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం మీదుగా అక్రమంగా తరలివెళ్తున్న గంజాయిని శుక్రవారం ఎక్సైజ్ అధికారులు అడ్డుకున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ ఎస్కే రహిమున్నీసాభేగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్‌ఖాసీం ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సూపరింటెండెంట్ పీ.కరంచంద్ పర్యవేక్షణలో పట్టణంలోని ఆర్టీవో చెక్‌పోస్టు నందు వాహన తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా అతివేగంగా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు రావటాన్ని గమనించామని, వెంటనే ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 29.500ల కేజీల ఎండు గంజాయి లభ్యమైందని అన్నారు. గంజాయిని, వాహనాన్ని, అందులోని వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సాలోని మల్కాన్‌గిరి పక్కన గల వనగడలి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి దానిని హైద్రాబాద్‌కు భద్రాచలం మీదుగా తరలిస్తున్నామని ఒప్పుకున్నట్లు తెలిపారు. తరలిస్తున్న వారు కడపకు చెందిన సాయికృష్ణ, హైద్రాబాద్‌కు చెందిన శ్రీహరి, కడపకు చెందిన పవన్‌కుమార్‌రెడ్డిలుగా గుర్తించడం జరిగిందన్నారు. గంజాయి విలువ రూ.4లక్షలు ఉంటుందని అంచనా వేశారు. అదేవిధంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయగా, వారి వద్ద నుంచి 3 ఫోన్‌లు, షిఫ్ట్ డిజైర్ కారు, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది ఎస్డీ అలీం, కే.బాబు, వీ.వీరబాబు, లలిత, ఏ.నాగేశ్వరరావు, ఎస్కె జమాల్‌షరీఫ్, రాకేష్, కిరణ్‌కుమార్, మనోహర్, డ్రైవర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన కొండా ప్రమోద్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో బీఎస్పీ నాయకత్వం ఆధ్వర్యంలో పర్యటించి పలు సమస్యలను సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా రేగుబల్లి గ్రామంలో కొండా ప్రమోద్ అనే యువకుడిని పార్టీలో చేరారు. ముందుగా పార్టీ దుమ్ముగూడెం మండల స్పెషల్ ఇన్చార్జి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ ప్రమోద్ కి బహుజన్ సమాజ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కొండా ప్రమోద్ బీఎస్పీ లోకి రావడం సంతోషకరమని ఈ చేరిక బహుజన చైతన్యానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలను ఐక్యం చేయడంలో కొండా ప్రమోదు ప్రముఖ పాత్ర వహిస్తాడని పార్టీకి నమ్మకం ఉందని తెలిపారు. దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన సందర్భంగా ఎన్నో సమస్యలు పార్టీ దృష్టికి వచ్చాయని భవిష్యత్తులో దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బహుజన సమాజ్ పార్టీ నాయకత్వం ఉద్యమిస్తుందని అన్నారు. అణచివేతకు గురైన జాతులైన ఎస్సీ ఎస్టీ బీసీలను అధికారంలోకి తీసుకురావడానికి బీఎస్పీ కృషి చేస్తుందని, కాబట్టి ప్రజలు బిఎస్పీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ తదితరులు లు పాల్గొన్నారు.

## కొలతలు లేకుండా ఉపాధి కార్మికులకు రోజు రూ.600లు ఇవ్వాలి


సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం పినపాక పట్టి నగర్ ఉపాధి కార్మికులు ఉప్పుసాక గ్రామంలో దాటి టేకుల చెరువు చెలల్లో పోయే రోడ్డు వద్ద పనిచేస్తుండగా శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రం బిజెపి ప్రభుత్వం ఉపాధి కార్మికులకి కనీసం వేతనం రూ.307లు ఇవ్వాలని, కానీ ఉపాధి కార్మికులకు రోజు కూలి 100 నుండి 150 మట్టికి, పడుతున్నాయని పినపాక పట్టి నగర్ ఉపాధి కార్మికులకు ఆటో చార్జీ రూ.60లు పోతే మిగిలేది 40 నుండి 90 వరకేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కార్మికులు మే 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, కొట్టే ప్రభాకర్, బప్పని రవి, కుర్స తిరుపతయ్య, ఊలోజు సుమలత, తలారి మంజుల, తలారి రాణి, మసరకట్ల రాణి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు ఉచిత కళ్యాణ వేడుకకు సంప్రదించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



నిరుపేదలకు తమ కళ్యాణ వేడుక ఘనంగా జరుపుకోవాలనే కోరిక ఉంటుందని, కానీ తమ ఆర్ధిక స్తోమత లేక నిరాశ చెందుతారని అటువంటి వారు తమను సంప్రదించాలని ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగస్వామి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నఅరుణాచలంలో నిరుపేదలైన కరకగూడె మండలానికి చెందిన కొమరం ముకుంద, ఉషారాణి, వీసం జీవన్‌కుమార్, రజిత దంపతులకు సనాతన ధర్మంలో కళ్యాణ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ ... సనాతన ధర్మాంలో వివాహ క్రతువు జరిపి వారి కోరికను నెరవేరే బాధ్యతను చిన్నఅరుణాచలం తీరుస్తుందని, బీద వధూవరుల కళ్యాణానికి ఖర్చు అంతా భరిస్తామని పేర్కొన్నారు. సనాతర ధర్మంలో కళ్యాణం జరిపించుకోవాలనుకున్న సంప్రదించాలని సూచించారు.

## సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

చర్ల, మే 9 ( ప్రభాతవార్త ) :

భారతీయ సైన్యానికి సంఘీభావంగా శుక్రవారం రాత్రి చర్లలో సనాతన హిందూ దర్మ సంరక్షిత సమితి ఆద్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రైస్ పేటలోని అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, గాంధిబొమ్మ సెంటర్, రఘు థియేటర్, పోలీస్ స్టేషన్, రాహుల్ విజ్ఞాన్ పాఠశాల, వెంకటలక్ష్మి థియేటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా భారత్ మాతాకు జై, జై జవాన్ అంటూ నినాదాలు చేసారు. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. యుద్దంలో అమరులైన సైనికులు, పౌరులకు నివాళి అర్పిస్తూ మోనం పాటించారు.



# పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే హేయ చర్యలు..

**- జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని తుంచే ప్రయత్నమే**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం టౌన్, మే 9 – ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఇటీవల జరిగిన హింసాత్మక దాడిని తీవ్రంగా ఖండిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో స్థానిక జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) తరపున పాల్గొన యెర్రా కామేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారంగా నిలిచే నాలుగు స్తంభాల్లో పత్రికా రంగం ఒకటని,జర్నలిస్టులు అనేవారు కేవలం వార్తలు రాయడమే కాదు వారు సామాజిక మార్పుకు మార్గదర్శకులు,చీకటిలో వెలుగులూరే దీపస్తంభాలు.వారు ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధులు.అలాంటి జర్నలిస్టులపై దాడి జరగడం అనేది,ఒక వ్యక్తిపై దాడి కాదు అది మాటల స్వేచ్ఛపై దాడి,నిజం తెలిపోవడానికి చేసే ప్రయత్నాలపై దాడి,ప్రజాస్వామ్య భవితవ్యంపై దాడని,ఇలాంటి దాడులు దేశంలోని విలువలపై దాడిగా భావించాలని,ప్రజల సమస్యలు,ప్రభుత్వ వైఖరులపై ప్రశ్నలు వేయడం జర్నలిస్టుల బాధ్యత.అలాంటి గొప్ప సేవ చేసే వారి పట్ల జాగ్రత్త లేకపోతే సమాజం చీకట్లోకి జారిపోతుంది.ధైర్యంగా నిజాన్ని వెలుగులోకి తెస్తున్న పత్రికా వేత్తల్ని భయపెట్టే ప్రయత్నాలు ఎప్పుడూ విఫలమవుతాయి. జేబీపీ పార్టీ తరపున జర్నలిస్టుల ఈ న్యాయ పోరాటానికి మేము అండగా నిలుస్తున్నామని,పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడే ప్రతి పత్రికా ఉద్యోగికి మా సంఘీభావం.ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలి,ఇటువంటి ఘటనలపై విచారించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఊహించడానికి,ఆలోచించడానికి,వ్యక్తీకరించడానికి హక్కు కలిగి ఉన్నట్లే,జర్నలిస్టులకు కూడా ప్రశ్నించే హక్కు ఉందని,పత్రికా రంగాన్ని రక్షించుకోవడం,జర్నలిస్టులకు అండగా నిలవడం అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో మన అందరి సమిష్టి బాధ్యత అని,జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజల హక్కుల కోసం,పత్రికా స్వేచ్ఛ కోసం,న్యాయ పరిరక్షణ కోసం మా గళం ఎప్పుడూ మార్మోగుతూనే ఉంటుందని తెలిపారు.

# ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్

**- ప్రారంబించిన డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు**




రుద్రంపూర్, మే 9 – ప్రభాతవార్త:

ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024 (క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్)ను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శుక్రవారంన కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు ప్రతి ఏటా నిర్వహిస్తున్న క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్ లో భాగంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు ఇంటర్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ క్రికెట్ టోర్నమెంట్ 2024ను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌కు కన్వీనర్‌గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు వ్యవహరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... ఈ స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉందని, ఈ టోర్నమెంట్ నిర్వహణకు అనుమతి అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి టోర్నమెంట్ నిర్వహించుకొనుటకు అనుమతించిన గౌరవనీయులు మన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఈ టోర్నమెంట్ శుక్రవారం నుంచి 11వ తేదీ వరకు మూడు రోజులు ఉంటుందని క్రీడాకారులు(ఎగ్జిక్యూటివ్స్) శుక్రవారం ఎంత ఆనందంగా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారో అంతే ఆనందంతో చివరి రోజు వరకు కూడా ఉండాలని దెబ్బలు తగలకుండా తగు జాగ్రత్తలతో ఆటను ఆడాలని అన్నారు. అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ తప్పక శారీర శ్రమకు సమయం కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించడం జరిగినది. కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... క్రికెట్ గేమ్ ఒక టీం వర్క్ గేమ్ అని ఒక్కరు రానిస్తే గేమ్ గెలవలేరని టీం సభ్యులందరూ కలిసికట్టుగా రాణిస్తేనే వారి టీం గెలుపొందుతుందని ఇలాగే మన సింగరేణి సంస్థలో కూడా ప్రతి ఒక్కరం ఎవరికి కేటాయించిన విధులను వారు నమ్మకంగా నిర్వర్తించి రక్షణతో సమిష్టిగా సంస్థ పురోభివృదికి తోడ్పడాలని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ 2017 సంవత్సరం నుండి జరుగుతుందని ఈ టోర్నమెంట్లో సింగరేణి ఎగ్జిక్యూటివ్ లకు కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ( క్రికెట్ ఆఫ్ సింగరేణి ఎగ్జిక్యూటివ్ టోర్నమెంట్) పాల్గొంటారని, ఒక సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొత్తగూడెం ఏరియాలో ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని అందుకోసమని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను ఇలా క్రికెట్ ఆటను ఆడుటకు వినియోగకరంగా తీర్చిదిద్దిన సంబంధిత సివిల్ మరియు ఎలక్ట్రికల్ (ఏరియా వర్క్ షాప్) వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జీవి కిరణ్ కుమార్, కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జివి. కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, పాలడుగు శ్రీనివాస్ ఈ టోర్నమెంట్ కు కమిటీ నెంబర్లుగా పాల్గొన్నారు. అధికారులు కార్పొరేట్ నుండి రాజేంద్రప్రసాద్ ఎజిఎం (పర్సనల్), వెల్ఫేర్, కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు, అచ్యుతరామయ్య, బి.మాధవ్, ఎం మురళి, యు.అభిలాష్ మరియు ఇతర అధికారులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్స్ పాస్ నైట్, జె.రాంబాబు, ఎంపెర్స్ గా సిహెచ్.సాగర్, గులాం గౌస్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన సీతాలక్ష్మీ

**- రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్**



కొత్తగూడెం టౌన్, మే 9 – ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు కాంస్య విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కేటీఆర్ తో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై వారితో చర్చించారు. పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి రాయల వెంకట శేషగిరిరావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, పూర్ణచందర్, నాగరాజు, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బాలల రక్షా భవన్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

కొత్తగూడెం లీగల్, మే 9 – ప్రభాతవార్త:



కొత్తగూడెంలో ఉన్న బాలల రక్ష భవన్‌ను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యల గురించి నిర్వహాకులను ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్‌లను పరిశీలించారు.

# మంత్రి, సీఎండీలను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



రుద్రంపూర్, మే 9 – ప్రభాతవార్త:

సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారానికి సీఎండీ బలరాం నాయక్‌ను, కార్మికుల సొంత ఇంటి పథకం అమలు కోసం రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య నాయకుల బృందం కలిసి వినతి పత్రానిర్న అందించారు. రాష్ట్ర హౌసింగ్ మంత్రి సానుకూల స్పందించారు. సింగరేణి లో ప్రస్తుతం నెలకొన్న పలు కార్మిక సమస్యల పరిష్కారానికి సీఎండీతో పాటు మంత్రిని కలువగా వారు వెల్లడించిన విషయాలను కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా కార్మికుల ప్రయోజనాలపై పలు ముఖ్య అంశాలు పరిశీలనకు తీసుకువచ్చారు.ప్రధానంగా, పెర్క్స్ పైన ఉన్న ఆదాయపన్ను (ఇన్‌కమ్ ట్యాక్స్) మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, కార్పొరేట్ మెడికల్ బోర్డ్ మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనల్లో సవరణ, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలు, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, ఎస్‌సీసీఎల్‌లో ఐటీ కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో సమావేశానికి హాజరైన ప్రతినిధులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, రాజేందర్, అక్రమ్, వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు దాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, రవీందర్ రెడ్డి, పీతాంబరం, రజాక్, మధుకర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, దేవి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లామిక్ బోధనలు మానవ విలువల లో ఉగ్రవాదానికి చోటు లేదు...

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి.**

కొత్తగూడెం టౌన్, మే 9 – ప్రభాతవార్త:



వక్ఫ్ బోర్డు బహిరంగ సభలకు తాత్కాలిక విరామం తెలిపిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు. భారత్ పాక్ సరిహద్దు ఉద్రిక్త పై ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆందోళన వ్యక్తం చేస్తూ దేశ రక్షణకు అవసరమైన చర్యలకు మద్దతు ఇస్తున్నట్లు తెలుపుతూ ఉగ్రవాదం పౌరుల హత్యలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారని నయం ఖురేషి పేర్కొన్నారు. అదేవిధంగా వాక్ఫ్ బోర్డు సవరణ చేసిన నల్ల చట్టానికి వ్యతిరేకంగా చేపడుతున్న బహిరంగ సభలను ఈ నెల అనగా మే 16 వరకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బహిరంగ సభలను మరియు కార్యక్రమాలను వాయిదా వేశారని ఇండోర్ ఈవెంట్లు యధావిధిగా కొనసాగుతాయని నయీమ్ ఖురేషి ఒక పకటనలో తెలిపారు.

## విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ




లక్ష్మీదేవిపల్లి, మే 9 – ప్రభాతవార్త:

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన త్రివేణి విద్యార్థులను కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు, సీఐ వెంకటేశ్వరరావులు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగా ఈ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల అధినేత గొల్లపూడి జగదీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్‌లు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన చదువుల వల్ల ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని, దీనికి త్రివేని పాఠశాలల కృషి ఫలితమే అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల పట్ల త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఇంచార్జిలు హనుమంతరావు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# వర్షం నీటిని వృధా చేయకండి..

**- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి**

**- డిఆర్ డిఏ పిడి విద్యాచందన..**

అన్నపరెడ్డిపల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :



వర్షం నీరు వృధా చేయకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ డిఆర్డిఏ పిడి విద్యా చందన సూచించారు. శుక్రవారం ఆమె జిల్లా సీఈఓ నాగలక్ష్మి తో కలిసి మండలంలో పర్యటించి., మర్రిగూడెం, అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లి పంచాయతీ గ్రామాల్లో జరుగుతున్న పంచాయతీ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఇంటి పరిసరాల్లో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షబ్నా, ఏపీవో ప్రమీల, పంచాయతీ కార్యదర్శులు పాష బాలాజీ, గురునాథరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వర్లు, ఎస్టి హాస్టల్ వార్డెన్ వీరన్న, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.

## జగదేకవీరుడు రీ రిలీజ్ వేడుకలు

పాల్వంచ టౌన్, మే 9 – ప్రభాతవార్త:




మెగాస్టార్ చిరంజీవి అందాల తార శ్రీదేవి నటించిన జగదేకవీరుడు అతిలోకసుందరి రీ రిలీజ్ సందర్భంగా ఈరోజు ఖాసీం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పాల్వంచ శాంతి థియేటర్ నందు కేక్ కట్ చేసి అభిమానులకి సీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఎన్నో సినిమాలు తీసి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ రికార్డులను సృష్టించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఖాసిం సాయి బాలాజీ తేజ రమేష్ దేవా బ్రహ్మం నాగరాజు సిద్దు రసుల్ మోలా రహీం తదితరులు పాల్గొన్నారు.




# సన్న బియ్యం పథకం పేదలకు

**- సన్నబియ్యం భోజనం చేసిన కొత్వాల**

పాల్వంచ టౌన్, మే 9 – ప్రభాతవార్త:




రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కొత్వాలతో పాటు గ్రామస్తులు సన్నబియ్యం లబ్ధిదారుని ఇంటిలో సహ పంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం భేషుగ్గా వుందనీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు సన్మానించారు. తమకు అతిద్యమిచ్చిన కామాచారి దంపతులను కొత్వాల శాలువా పూల దండలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రజలు జేజేలు కొడుతున్నారని అన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పథకాలకు ప్రజలు మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, బాదర్ల జోషి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బ్రహ్మాచారి, కామాచారి, బండి ఉదయ్, కుమార్, షేక్ బాషా, దప్పు రాము, కవిత, సరోజిని, రాములమ్మ, జలందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కొత్తగూడెం, మే 9 – ప్రభాతవార్త:



శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, సుజాతనగర్ మండలంలోని వరి సేకరణ కేంద్రంను తనిఖీ చేశారు. అక్కడి బాధ్యులను కొనుగోలులో ఎలాంటి అవకతవకలు చేయవద్దని రైతులను ఇబ్బంది పెట్టకుండా త్వరితగతిన కొనుగోలు చేపట్టాలని, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యాన్ని వెంటనే కాపాడాలని సూచించారు.



# ఇండియన్ ఆర్మీకి మద్దతుగా గోవింద్రాలలో యువకుల కొవ్వొత్తుల ర్యాలీ

కామేపల్లి, మే 9 ప్రభాతవార్త:





పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో పరస్పర ఎదురు కాల్పుల్లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ కు నివాళులు అర్పిస్తూ ఇండి యన్ ఆర్మీకి మద్దతుగా కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో యువకులు ఆధ్వ ర్యంలో శుక్రవారం రాత్రి భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించా రు.దేశ రక్షణలో భాగమైన ఆ ర్మీ జవాన్ కుటుంబాలకు భార తదేశం లోని ప్రతి పౌరుడు బాసటగా నిలుస్తూ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ తో పోరులో ఇండి యన్ ఆర్మీ కి విజయం చేకూ రాలని ప్రార్థనలు చేశారు. భారత్ మాతాకీ జై ఇండియన్ ఆర్మీ జిందాబాద్ జై జవాన్ నినాదాలతో గోవింద్రాల గ్రామం లో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్ కుమార్,హ ట్కర్ సక్రం, మూడ్ భావుసింగ్, గుగులోత్ చింటూ,ఆలోత్ కోటే ష్,లకావత్ సురేష్, లకావత్ మాణిక్ గాంధీ,భూక్యా రాజేష్, లకావత్ వీరన్న, బానోత్ భా వుసింగ్, బానోత్ శ్రీరామ్, లా వుడ్యా సాయి, ధరం సోత్ రమేష్, వీరన్న, సాయి, రాం చందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులను ఒక పూట నిర్వహించాలి

## - సరైన సౌకర్యాలు కల్పించాలి: టీఎస్‌యుటిఎఫ్

**బోనకల్, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఈనెల 13వ తేదీ నుండి నిర్వహించే ఉపాధ్యాయుల శిక్షణను ఎండల తీవ్రత దృష్ట్యా ఒకపూట నిర్వహించాలని, అదేవిధంగా శిక్షణా కేంద్రంలో సరైన భౌతిక వసతులు కల్పించాలని, ఏసీలు లేదా కూలర్లు ఏర్పాటు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విద్యాశాఖాధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం రోజు స్థానిక బోనకల్ నందు జరిగిన కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణలు డివిజన కేంద్రాల్లో కూడా నిర్వహించాలని, ఉపాధ్యాయులందరూ ఖమ్మంలోనే శిక్షణ తీసుకోవాలని కోరటం సరికాదని, ఉపాధ్యాయుల నివాస ప్రాంతాల ఆధారంగా వారికి అందుబాటులో ఉన్న కేంద్రంలో శిక్షణకు హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకుంటూ ఎలాంటి అసౌకర్యం కలగకుండా దిగ్విజయంగా శిక్షణలు నిర్వహించే విధంగా అధికారులు చూడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు కొరకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట నిర్వహించాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు తెరిచేనాటికే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని కోరారు. ప్రభుత్వం, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పెద్ద ఎత్తున గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని, ఎన్రోల్మెంట్ డ్రైవ్ కోసం ప్రత్యేకంగా 2కె రన్ నిర్వహించాలని, ప్రజాప్రతినిధులను విస్తృతంగా భాగస్వామ్యులను చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అసంబద్ధ డిప్యూటేషన్ లను రద్దుచేసి ,విద్యార్థుల కోణంలో అవసరమైన పాఠశాలకు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపాలని, సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి అక్రమ డిప్యూటేషన్లను నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల సర్వీస్ పనులు చేయడం కొరకు నియమించిన సర్వీస్ పర్సన్స్ కు వేతనాలను చెల్లించాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరానికి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ విద్యారంగం



పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. క్లస్టర్ వారిగా మండలాలకు మూడు పాఠశాలలే ఏర్పాటు చేస్తున్నామని చెప్పటం కొంత గందరగోళానికి దారితీసే విధంగా ఉందని, ఉన్న పాఠశాలలను ఏం చేస్తారనే దానికి ప్రభుత్వ వద్ద సరైన సమాధానం లేదని,అందువల్ల స్పష్టమైన విధివిధానాలు ప్రకటించి విద్యారంగంలో సంస్కరణలు తీసుకురావాలని, సంఘాలతో, తల్లిదండ్రులతో, విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. స్పష్టమైన నిర్ణయాలు తీసుకొని ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నూతన పాఠశాల కూడా నిర్మించాల్సిన అవసరం లేదని ఉన్న పాఠశాలను అభివృద్ధి చేసి 50 లక్షల మందికి చదువు చెప్పవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వేసవి సెలవుల్లోనే పదోన్నతుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, డిఏలు పిఆర్సి లు కాలయాపన లేకుండా తక్షణమే చెల్లించుటకు ఉత్తర్వులు విడుదల చేయాలని, 2003 ఉపాధ్యాయులకు పాత ఫెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని, 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు ప్రథమ నియామక తేదీలో ఉన్న గందరగోళాన్ని తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు గుగులోతు. రామకృష్ణ ,బానోత్ రాందాస్, డిఎస్ నాగేశ్వరరావు , ఉద్దండ్ షరీఫ్, బానోత్ రమేష్, సూర్య, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ..

## - తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబులు...

## - భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం: ఆర్డిఓ

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం, నారాయణపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన ఖమ్మం ఆర్డీవో . నరసింహారావుభూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు అన్నారు. మంగళవారం ఆర్డీవో, తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లతో కలిసి బోనకల్ మండలం చొప్పకట్లపాలెం, నారాయణపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ



విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చొప్పకట్లపాలెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 79 , నారాయణపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 99 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రాశులను పరిశీలిస్తున్న మధిర మార్కెట్ కమిటీ చైర్మన్..

**బోనకల్, ప్రభాతవార్త :**

రైతుల విజ్ఞప్తి మేరకు మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రని శుక్రవారం మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావుపరిశీలించారు. ఈయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి. దుర్గారావు. ఐకెపి మండల అధ్యక్షురాలు రేణుకతో కలిసి ధన్య రాశులను పరిశీలించారు.చైర్మన్ .అనంతరం రైతులను వివరాలు అడగగా మాధాన్యం సన్నారకాలు అయినందున మిల్లర్లు అడగడం లేదని కాటాలు వేయడంలేదని తెలియజేశారు అందుకుగాను చైర్మన్ నరసింహరావు మాట్లాడుతూ ఎవరు అధైర్య పడొద్దు ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు కనుక మీరు పండించిన ప్రతి ధాన్యం కొనుగోలు చేసి కాటా వేయించి ఎగుమతి చేసే



భాధ్యత మాది అని హామీఇచ్చారు.




# మండలంలో ముమ్మరంగా రైతు నమోదు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం

**బోనకల్, ప్రభాతవార్త:**




మండల పరిధిలో బోనకల్, గోవిందాపురం(ఎల్), రాయన్నపేట, రావినూతల, ముష్టికుంట్ల మరియు చిన్నబీరవల్లి రైతు వేదికల నందు రైతు నమోదుఫార్మర్ రిజిస్ట్రీకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఆధార్ తో ప్రతి పౌరుడికి విశిష్ట సంఖ్య ఇచ్చినట్టే ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్య11 అంకెల సంఖ్యఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్రం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరు నమోదు తప్పని సరి చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి రైతు తన విశిష్ట సంఖ్య ఫార్మర్ ఐడి పొందడానికి పట్టాదారు పాస్బుక్, ఆధార్ కార్డు మరియు ఆధార్ లింక్ అయినటువంటి ఫోన్ నెంబర్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం అవుతుంది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ భీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రత మిషన్ లాంటి పథకాలు రైతులకు అందాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం తో సంబంధం లేదు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయుడు కీలకపాత్ర పోషించాలి

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలలోని జానకిపురం లో ఏర్పాటు చేసిన శిళిగిగీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కీలకపాత్ర పోషించాలని కోరడం జరిగింది. వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణలను జిల్లా కేంద్రంగా కాకుండా మండలాల్లో శిక్షణ (వికేంద్రీకరణ) కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు త్రీ సభ్య కమిటీ వేసి కాలయాపన చేయకుండా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది 317 జీవో ద్వారా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని నివారించి మెడికల్ గ్రౌండ్ లోనూ మరియు స్పోజ్ ఉపాధ్యాయుల విషయంలో పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో మండల బాధ్యులు రామ్మోహన్, రవికిరణ్ , జిల్లా కార్యదర్శి రవి కుమార్, పి.కొండలరావు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రం ప్రజలకు పూర్తి భరోసా ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వైద్యానికి అత్యంత ప్రాధాన్యత**
**-తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణలో వైద్య సిబ్బంది కృషి అవసరం**
**-కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిట్ హెల్త్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**కల్లూరు, మే 09, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కల్లూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హోమియో వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఎక్స్ రే, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. డాక్టర్లు, వైద్య కేంద్రం అభివృద్ధి కోసం అవసరమైన వనరులు, కావాలసిన సిబ్బంది భర్తీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ మౌళిక సదుపాయాల పెంపుదలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు రమేశ్, నవ్యకాంత్, కల్లూరు మండల తహశీల్దార్ పి. సాంబశివుడు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అన్ని పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, మే 9 – ప్రభాతవార్త:**
జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని పరిశ్రమలు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలో ఎస్‌సీఏ, ఏడీపీ, డీఎంఎఫ్‌టీ, సీఆర్ఎస్, పీఎంకేఎస్‌వై, ఆర్టికల్ 275, నాబార్డు, టీజీఎఫ్‌డీసీ నిధుల ద్వారా పురోగతిలో ఉన్న పనులు మరియు చేపట్టనున్న పనులపై జిల్లాలోని సింగరేణి, కే టి పి ఎస్, బి టి పి ఎస్, నవభారత్, ఐ టి సి, టీ జి ఎఫ్ డి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కేటాయించిన అన్ని రకాల నిధులను సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు వారు సి ఎస్ ఆర్ కింద ఎంత నిధులు మంజూరు చేస్తారో మే 15 లోపల నివేదికలు అందించాలని కలెక్టర్ అన్నారు. దీని ద్వారా జిల్లాలో ఎక్కడ అభివృద్ధి చేయాలి అనేది ప్రణాళికలు రూపొందించవచ్చని తెలిపారు. పరిశ్రమలు తమ చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిశ్రమలు కేటాయించే సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, త్రాగునీరు మరియు అంగన్వాడీల అభివృద్ధికి కేటాయిస్తామని తెలిపారు. పరిశ్రమలు కేటాయించే సి ఎస్ ఆర్ నిధులు 20 శాతం స్థానిక అవసరాలకు 80 శాతం ఇతర అవసరాలకు కేటాయిస్తామన్నారు. సి ఎస్ ఆర్ కింద పరిశ్రమలు గత సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల వివరాలు తెలియజేయాలన్నారు. నవభారత్ వారు నిర్వహిస్తున్న వృత్తి విద్య తరగతులు పై విస్తృత ప్రచారం కల్పించాలని అదేవిధంగా నవభారత్ లో తయారయ్యే ఇటుకలు కేవలం 6 రూపాయలకే విక్రయిస్తున్నారని వాటిని ప్రభుత్వ కట్టడాలకు అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవడం ద్వారా నిర్మాణవ్యయం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. నవభారత్ పరిసర ప్రాంతాలైన జగ్గు తండా మరియు ఎర్ర తండా అభివృద్ధికి మరియు వారి త్రాగునీటి ఇబ్బందులను తొలగించడానికి 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. సెక్షన్ 135 షెడ్యూల్ 7 ద్వారా పరిశ్రమలు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ కోరారు. టీ జి ఎఫ్ డి సి పరిధిలో అడవిలో వెదురు, సుబాబులు, ఇప్ప, కరక్కాయ, చింత, వేప మరియు ఉసిరి విస్తృతంగా నాటడం ద్వారా గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 27 వేల ఎకరాల్లో టిటిసి సంస్థ కోసం జామ్ ఆయిల్ సాగు రైతులు చేపడుతున్నారని, కానీ ఆ జామాయిల్ ఆకుల ద్వారా ఆయిల్ తయారీ చేయడానికి రైతులకు అవగాహన కల్పించేలా ఐటీసీ సంస్థ వారు చర్యలు చేపట్టాలని అన్నారు. దానికిగాను ఐటిసి సంస్థ ప్రతినిధి పైలెట్ ప్రాజెక్టుగా ఆకులు సేకరించి ఆయిల్ ఎంత పరిమాణంలో వస్తుందో పరిశీలించి అమలు చేస్తామని కలెక్టర్ కు తెలిపారు. ఆర్టికల్ 275 ద్వారా జిల్లాలో ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆపరేషన్ థియేటర్లు, మార్చురీలు తదితర నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ సిఏ, ఏడీపీ, నాబార్డ్, పీఎంకేఎస్‌వై నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశ్రమల ప్రతినిధులకు జిల్లాలో ఆరు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 84 లక్షలు వ్యయంతో నిరుద్యోగ యువతకి ప్రభుత్వ ఐటిఐ ద్వారా వెల్డింగ్ పై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఆస్పిరేషనల్ జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫ్యాన్లు, లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. వైద్య శాఖ పరిధిలో కేవలం ఒక్క రోజులోనే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరం ఉన్నచోట ఫ్యాన్లు బిగించామన్నారు. డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా జిల్లాలోని అన్ని అంగన్వాడి లలో విద్యుదీకరణ పనులు పూర్తి చేశామన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కరించే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీస్ శాఖలో వారికి కావలసిన సౌకర్యాల కల్పనకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ చాలా చోట్ల మరుగుదొడ్లు లేవని, అదేవిధంగా అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కాబట్టి అన్ని పరిశ్రమల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నలిని, మరియు సింగరేణి, నవభారత్, కేటీపీఎస్, బి టి పి ఎస్, ఐ టి సి పరిశ్రమల ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

**-ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అన్నపరెడ్డి పల్లి/ చంద్రుగొండ ప్రభాతవార్త :**



సీతారామ ప్రాజెక్ట్ పై నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా చేపట్టి అనుకున్న సమయానికి నీరందేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ చేనేత జోలి మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ తో కలిసి మంత్రి తుమ్మల మండలంలో నిర్మిస్తున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతాలను సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని, పనులు పూర్తయ్యేసరికి ప్రాజెక్ట్ పై రోడ్డు నిర్మాణం చేప ట్టాలని అధికారులను ఆదేశించారు. మం డలంలో ఏర్పాటుచేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో తరుగు కింద అధికంగా ధాన్యాన్ని మి ల్లర్లు తీసుకుంటున్నారని మంత్రి దృష్టికి రైతులు తీసుకువెళ్లారు . వెంటనే జిల్లా కలెక్టర్కు తెలియజేసి రైతుల సమస్యను పరిష్కరించాలని మంత్రి సూచించారు. అనంతరం ఆయన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లోని యాతాలకుంటలో లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన వెంట పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# రావులపల్లి ఆధ్వర్యంలో బాలయోగి బీఆర్ఎస్‌లో చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి కేటీఆర్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన విద్యావేత్త, సీనియర్ జర్నలిస్టు తోటమళ్ళ బాలయోగి, పలువురు ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిధిగా ఆయన చేతులమీదుగా పార్టీ కండువాను కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో తోటమళ్ళ బాలయోగితో పాటు కుంచాల సదానందం,బచ్చు శ్రీనివాస్, శ్రీరంగం భార్గవ్, కొనకల్ల వేణుగోపాల్, న్యాయవాదులు రామాంస, మల్ల సత్యనారాయణలతో పాటు మొత్తం 20 మంది చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...మేధావి వర్గం పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పురోగతికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు. భద్రాచలంలో ఉప ఎన్నికలు రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, టిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ,బి.ఆర్.ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్య

**-ఏపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కిన జర్నలిస్ట్లు**

**ఖమ్మం, మే 9, ప్రభాతవార్త :**

జర్నలిస్ట్ ల లక్ష్యంగా దాడిచేయడం దుర్మార్గచర్యని, సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ ప్రభుత్వం పోలీసులతో దౌర్జన్యానికి పాల్పడటాన్ని ఖండిస్తూ జర్నలిస్ట్ సంఘాలు ముక్తకంఠంతో నిరసనను వ్యక్తం చేశాయి. ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో జర్నలిస్ట్లను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడిని ఖండిస్తూ శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జెడ్పీకార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. పత్రికా స్వేచ్ఛపై, జర్నలిస్ట్లపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు ప్రసంగించారు. జర్నలిజంపై ముప్పేటదాడి.. టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థపై తెలుగు రాష్ట్రాల్లో దాడి జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి అనుకూలంగా మాత్రమే వార్తలు రాయాలని పత్రికలు, విలేకరులు,




ఎడిటర్ల పై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంట్లోకి పోలీసులు అక్రమంగా జొరబడటం శోచనీయమన్నారు. ఎడిటర్‌కే రక్షణ లేనప్పుడు సామాన్య జర్నలిస్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్ట్ వ్యవస్థకు సంకెళ్లు వేయాలని చూస్తున్న పాలక వర్గాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను ప్రభుత్వాలు హరిస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో జర్నలిస్ట్లపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. తమకు అనుకూలమైన వార్తలు ప్రచురించని పత్రికలు, ఛానల్స్‌పై రాజ్యాధికారాన్ని ఉపయోగించి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులను యావత్తు జర్నలిస్ట్ సమాజం ఖండిస్తోందని తెలిపారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. మీడియా స్వేచ్ఛమీద, వ్యక్తిగత స్వేచ్ఛ మీద దాడులు కొనసాగుతున్నాయన్నారు. సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై కక్షపూరిత వైఖరితో, అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని దాడి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, యలమందల జగదీష్, టీఎస్ చక్రవర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నగర అధ్యక్షుడు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, బాధ్యులు మోహిద్దీన్, శివానంద, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరాకుల గోపి, వేగినాటి మాధవరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి,మధుశ్రీ, సాక్షి ఎడిషన్ ఇంచార్జి కేశవ్, బ్రాంచిమేనేజర్ మోహన్‌క్రిష్ణ, సాక్షిటీవీ స్టాఫర్ పి.మహేందర్‌కుమార్, సాక్షి ఏసీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్‌రెడ్డి, సాక్షి సిబ్బంది పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వంగూరి వెంకటేష్‌లు ఈ నిరసనకు సంఘీభావం తెలిపారు.

# చైతన్యపరిచిన మాజీ సైనికుల మాక్ డ్రిల్

**-యుద్ధం వచ్చినప్పుడు ముందస్తు పౌర రక్షణపై అవగాహన**

**-సెల్ఫ్ డిఫెన్స్ , ఫైర్ సేఫ్టీ , బ్లాక్ అవుట్ , ప్రథమ చికిత్స లపై అబ్బురపరిచిన సన్నివేశాలు**

**-పర్యవేక్షించిన మాజీ సైనిక ఉద్యోగి ఎస్.ఎం.అరుణ్**

**ఖమ్మం,మే9, ప్రభాత వార్త:**



ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో యుద్ధం వచ్చినప్పుడు పౌరులు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలను వివరిస్తూ శుక్రవారం స్థానిక ఎన్ ఎస్ సి కాలనీ హై స్కూల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో మాజీ సైనికులు నిర్వహించిన సన్నివేశాలు అందరినీ చైతన్య పరిచాయి.



మాజీ సైనిక ఉద్యోగుల ఇండియన్ వెటర్న్ ఆర్గనైజేషన్ అధికార ప్రతినిధి ఎస్ఎం అరుణ్ పర్యవేక్షణలో నిర్వహించిన యుద్ధ ముందస్తు పౌర రక్షణ విన్యాసాలు అందరినీ అబ్బురపరిచి అవగాహన పెంచాయి. శత్రువులు బాంబులు వేసి భవనాలకు మంటలు అంటుకున్నప్పుడు పౌరులు ధైర్యంగా ఉండి ఆ మంటలనుంచి బయటపడే సన్నివేశాన్ని ఎస్ఎం అరుణ్ రూపొందించి ప్రదర్శించారు. మంటల్లోంచి బయటపడి గాయాలతో ఉన్నవారికి ప్రథమ చికిత్స చేసే విధానాన్ని వివరించారు. బాంబు దాడులు జరిగినప్పుడు, విపరీతంగా గాయపడినప్పుడు వెనువెంటనే ప్రథమ చికిత్స చేసే విధానాన్ని తెలియజేశారు. యుద్ధం సంభవించినప్పుడు రాత్రిపూట నగరాల ఉనికి, గ్రామాల ఉనికి శత్రువులకు తెలియకుండా రాత్రిపూట అందరూ విద్యుత్తు పూర్తిగా ఆపు చేసి ఎమర్జెన్సీ బ్లాక్ అవుట్ నిర్వహించాలని చైతన్యం కలిగించారు. నీళ్లలో పడినప్పుడు, వరదలు సంభవించినప్పుడు మన ఇంట్లో ఉన్న వస్తువులతో ముందస్తుగా ఎమర్జెన్సీ లైఫ్ జాకెట్ లను తయారు చేసుకునే విధానాన్ని మాజీ సైనికులు తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు గంటలపాటు మాజీ సైనికులు, సైనికులు, ఎన్సిసి క్యాడెట్లు ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన 150 మంది ఎన్సిసి క్యాడెట్లు, యువతి యువకులు, 20 మంది ఆర్మీ జవాన్లు, 50 మంది మాజీ సైనికు ఉద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు, అడ్వకేట్లు, వివిధ పాఠశాలల, కళాశాలల కరస్పాండెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సుబేదార్ మేజర్ బహుదూర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ అజయ్ కుమార్, ఆర్పిఎఫ్ సిఐ , మాజీ సైనిక ఉద్యోగుల సంఘం ప్రతినిధులు , విద్యార్థి సంఘాల నాయకుడు వెంకటేష్, యువ అడ్వకేట్ నాళ్ల భానుచందర్, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీచౌక్ హనుమాన్ విగ్రహం వద్ద చల్లటి మజ్జిగ స్టాల్ ప్రారంభం

**ఖమ్మం కల్చరల్ మే 9 ప్రభాతవార్త:**

ఖమ్మం గాంధీ చౌక్ వరప్రధాత షిరిడి సాయి మందిర్ ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేసవికాలం సందర్భంగా శుక్రవారం చల్లటి మజ్జిగ స్టాల్ ను డాక్టర్ బుడిగం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న తీవ్ర ఎండల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మూడవ పట్టణం గాంధీచౌక్ హనుమాన్ విగ్రహం వద్ద చల్లటి మజ్జిగ స్టాల్ ను ఏర్పాటు చేయడం



జరిగిందని అన్నారు . దాతల సహాయ సహకారాలతో ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ప్రారంభమై అయిపోయే వరకు మజ్జిగ పంపిణీ జరుగుతుందని అన్నారు . వివిధ పనుల మీద వచ్చి పోయే బాటసారి ల కొరకు ఈ ఎండాకాలం మొత్తం మజ్జిగ పంపిణీ ఉంటుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రసాద్ , జగన్ , నిరంజన్ , సూరి నారాయణ , నాగేశ్వరావు , శీను మరియు భువనగిరి ఉమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌బిఐ స్టాండింగ్ కౌన్సిల్ గా క్రిస్టోఫర్

**ఖమ్మం మే 9, ప్రభాత వార్త:**



ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది గోపోజి మోజెస్ క్రిస్టోఫర్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజనల్ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించడం పట్ల పలువురు జూనియర్ సీనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఖమ్మం నగర పాలక సంస్థ ఉద్యోగుల ర్యాలీ

**ఖమ్మం కార్పొరేషన్ మే 9 ప్రభాత వార్త :**

గత వారం ఉగ్రవాదులు నిర్వహించిన దాడికి వ్యతిరేకంగా భారత ఆర్మీ చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" కు మద్దతుగా, ఖమ్మం నగర పాలక సంస్థలోని ఉద్యోగులు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈరోజు నగర పాలక సంస్థలోని వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి ఒక సంఘీభావ ర్యాలీని నిర్వహించారు. ఉగ్రవాదం ఏ రూపంలోనైనా ప్రపంచంలోని ఎక్కడైనా తుదముట్టించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు తీసుకునే చర్యలకు దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలవాలని, భారత ఆర్మీ చేపట్టిన చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలియజేశారు.



# 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, మే 09, ప్రభాత వార్త:**

మే 17 లోగా లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఆసక్తి గల అభ్యర్థులు మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందాలని, మే 17 లోపు తమ దరఖాస్తులను మీ సేవ కేంద్రాల్లో మాత్రమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ గణితశాస్త్రం ఒక అంశంగా 60 శాతం కనీస మార్కులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) , డిప్లొమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో 50 పని దినములు శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు 10 వేలు, బీసీ అభ్యర్థులు 5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2 వేల 500 శిక్షణ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 8374879945, 9705439983, 9676964860 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ నెల 13న పాలిసెట్ పరీక్ష

## - మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ బి.నాగమునినాయక్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :**


ఈ నెల 13న పాలిసెట్-2025 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ బి.నాగమునినాయక్ తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలన్నారు. మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థులు 11గంటల తర్వాత ఒక్కనిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షాహాలులోకి అనుమతించబడరు అన్నారు. అభ్యర్థులందరూ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరుకావాలని, ఖచ్చితంగా హెచ్‌బి పెన్సిల్స్, బ్లాక్, బ్లూ పెన్నులు, ఎరైజర్లు పరీక్షకు తమతో తీసుకొని రావాలన్నారు. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవన్నారు. హాల్‌టికెట్టులోని ఫోటో లేనివారు పాస్‌ఫోటో సైజు ఫోటోమీదుగా గెజిటెడ్ ఆఫీసర్‌తో సంతకం చేయించుకొని రావాలన్నారు. ఐడెంటిటీ కొరకు ఏదైనా గుర్తింపుకార్డు తీసుకొని పరీక్షాకేంద్రానికి సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# కేంద్రం మిర్చి ధర క్వింటా రూ.10374 మోసపూరిత చర్య

## -తెలంగాణ రైతు సంఘం, సిఐటియు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

తెలంగాణ మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ జోక్యం పథకాన్ని వర్తింప చేసేందుకు ప్రకటించిన క్వింటాకు రూ.10374 మోసపూరిత చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఖమ్మం మంచి కంటి హాల్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు జిల్లా ప్రధాన బాధ్యులు సమావేశం లో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , మాట్లాడారు . కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన మరింత గా రైతులను నష్టపరిచే విధంగా ఉందని అన్నారు. ఏప్రియల్ 4 కిషన్ రెడ్డి లేఖ కు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ స్పందన నేల రోజుల తర్వాత వచ్చిన రైతులకు ఉపయోగం లేదని తెలంగాణ రాష్ట్రం లో ఖమ్మం కేంద్రంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, ప్రస్తుతం ప్రకటించిన ధర10374 కంటే తక్కువ ధర రైతులు కు వచ్చిన సమయంలో కూడా నేరుగా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మొదటి బ్యాలెన్స్ డబ్బు చెల్లించే విధంగా నిర్ణయం చేసింది అని ఇది మిర్చి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు, మిర్చిని పండించేందుకు అయిన ఖర్చు కంటే మార్కెట్ ధర తక్కువ ఉన్నప్పుడు ఈ పథకం లబ్ది చేకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నటం హాస్యాస్పదం అని మిర్చి క్వింటాకు దిగుబడి ఖర్చు రూ 15 వేల రూపాయలు నుంచి 18వేల రూపాయలు ఉందని నిజం గా మిర్చి రైతులను కేంద్ర ప్రభుత్వం అదుకోవాలనే ఉద్దేశం ఉంటే కనీస మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు మార్కెట్ జోక్య పథకం లో భాగంగా నిర్ణయం చేసి ప్రభుత్వం కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ హర్తల్ లో అని కార్మిక, రైతు సంఘాలు తో కలిసి ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని సమావేశం తీర్మానించింది,ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు,సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్, జిల్లా నాయకులు పిన్నింటి రమ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## - సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :**




ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సీఐటీయూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, దేశంలో మతవిద్వేశాలు రెచ్చగొడుతుందని అన్నింటికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రికసమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో అన్నివర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్‌కోడ్‌లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నర్సింహారావు, శైలజ, పద్మ, అరుణ, సురేష్, హేమంతరావు, సూరయ్య, రమణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీ రేట్లు పెంచాలి

## - సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :**



ఉపాధి హామీ పథకానికి కేంద్రప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించిందని, పెరిగిన ధరలకు అనుకూలంగా ఉపాధిహామీ కూలీల రేట్లు పెంచాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో 200లరోజుల పనిదినాలు నిర్ణయించినప్పటికీ పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.700లు రోజూవారీ కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేర్పుల నరేష్, కనితి సత్యనారాయణ, వజ్జా వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఘనసన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :**

మణుగూరు మండలంలో ఇటీవల విడుదలైన పది పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం వాసవీ క్లబ్, వనితా వైభవం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 580కిపైగా మార్కులు సాధించిన సత్యఅనిశిని, సిరి, భానుప్రసాద్, వేదశ్రీలను మణుగూరు వాసవీక్లబ్, వనితావైభవం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి, పుస్తకాలు, పెన్నులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, మిట్టపల్లి శ్యాం, బొగ్గవరపు అంజలి, బండారు నర్సింహారావు, విశ్వనాథగుప్త, శేషుబాబు, కృష్ణమూర్తి, సాయి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.







# ప్రతిరైతు బోరుబావుల వద్ద ఇంకుడుగుంతలు తీయాలి

## - మణుగూరు ఏడీఏ బి.తాతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :**



ప్రతి ఒక్కరైతు బోరుబావుల వద్ద, నీరు చేరుకునే పల్లపు ప్రదేశం వద్ద ఇంకుడుగుంతలు తీయాలని మణుగూరు ఏడీఏ బి.తాతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం రైతువేధిక వద్ద మూడు ఇంకుడు గుంతలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతిరైతు నీరు చేరుకునే పల్లపు ప్రదేశం వద్ద నీటిగుంతలు తీయడం వల్ల నీరు వృదా పోకుండా భూమిలోకి ఇంకి భూగర్భజలాలను పెంచి భవిష్యత్ తరాలకు నీటికొరత లేకుండా చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ పార్టీలను వ్యతిరేకించాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



**పినపాక ప్రభాత వార్త, మే 9:**

లౌకికవాదాన్ని కాపాడాలంటే, ప్రతి ఒక్కరూ మతతత్వాన్ని నిస్సందేహంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న అన్నారు. శుక్రవారం ఫాసిజం మీద విజయం సాధించిన 80 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థలను నాశనం చేయడమే లక్ష్యంగా ఉందని ఆయన ఆరోపించారు. కమ్యూనిజం లేకుండా చేయాలని హిట్లర్ భావించి ప్రజా వ్యతిరేకతకు గురై తనకు తానే ఆత్మహత్య చేసుకున్న సంఘటన నేటి ప్రభుత్వానికి గొడ్డలి పెట్టు అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ ప్రజా వ్యతిరేకతకు గురవుతుందన్నారు. ఫాసిజం మీద విజయం సాధించిన 20వ వార్షికోత్సవాన్ని భారీ ఎత్తున జరపడానికి రష్యా సంసిద్ధంగా ఉందన్నారు. మతత్వ పార్టీలను తరిమికొట్టకపోతే భవిష్యత్ భారత జాతికే ముప్పు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్,నట్టి శంకరయ్య,సీపీఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగర్‌ని నిలిపివేయాలి



**- ఆదివాసి సంఘాల ఐక్యవేది శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి**

**- ఏఐటిఎఫ్, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుం దెబ్బ సంఘలు డిమాండ్**

గుండాల, మే 9 ప్రభాతవార్త :

ఆపరేషన్ కగరును తక్షణమే నిలుపుదల చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ఆపరేషన్ కగర్ ఆదివాసులకి మరణ శాసనంగా మారిందని ఆదివాసీలను అడవి నుంచి దూరం చేయాలని అడవిలో ఉన్న ఖనిజ సంపదలను బహుళ జాతి కంపెనీలకుదొ చిపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దానిలో భాగంగానే ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసీలపై మావోయిస్టులు అని ముద్ర వేసి బూటకపు ఎన్కౌంటర్లు జరిపి ఆదివాసులని అంతమొందించడమే ఆపరేషన్ కగార్ లక్ష్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బలగాలను ఆదివాసీలపై విరుచుకుపడే విధంగా చేస్తుందని మావోయిస్టులు లేఖ ద్వారా కేంద్ర ప్రభుత్వాలకు నాలుగు దపాలుగా శాంతి చర్చలకు సిద్ధమని తెలియచేసిన కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు ఒకే చెప్పకుండా ఆపరేషన్ కగర్ నిలుపుదల చేయకుండా భూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడటం సరైన పద్ధతి కాదని రాజ్యాంగబద్ధంగా చర్చలు జరిపి చత్తీస్గడ్ లో జరుగుతున్న మారన హోమాన్ని నిలుపుదల చేసి రాజ్యాంగ నిపుణులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు ఈసం కృష్ణ, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకట్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, తాటి రమేష్, అరేం నరేష్,అరేం రామారావు, మొక్కళ్ళ ప్రసాద్, కల్తీ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీనృసింహా జయంతి మహోత్సవాలు

**-తిరువేంకటాపతి,పరవాసుదేవ**

**అలంకారాల్లో దర్శనమిచ్చిన యాదగిరీశుడు**

**-దర్శించి తరించిన భక్తజనం**

**-ఆపరేషన్ సింధూర్ విజయవంతం కొరకు**

**యాదాద్రి దేవస్థానంలో ప్రత్యేక పూజలు**



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవాలయంలో శుక్రవారం నృసింహా జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఆదివారం వరకు (3 రోజులు) జరగనున్నాయి. వీటిలో భాగంగా శుక్రవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం జయంతోత్సవాలను పురస్కరించుకుని ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, లక్ష కుంకుమార్చన క్రతవులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని తిరువేంకటపతిగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యాజ్ఞిక బృందం, వేదపండితులు, అర్చకులు, పారాయణీకులు అత్యంత భక్తీ శ్రద్ధలతో వైభవంగా ఆలయ మాఢవీధులలో ఊరేగించారు.



శ్రీనృసింహా జయంతి మహోత్సవాలలో భాగంగా ప్రస్తుతం పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో భారత దేశానికి విజయం లభించాలని, అలాగే ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రత్యేక సంకల్పంతో జయంతి ఉత్సవాలు జయంతి ఉత్సవాలలను ప్రారంభించారు. అదేవిధంగా అనుబంధ దేవాలయమైన శ్రీపర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం)లో నిర్వహించిన చండీ హవనములో కూడా ప్రత్యేక సంకల్పంతో హవనం నిర్వహించారు. ఈ వేడుకలలో కార్యనిర్వహణాధికారి ఎస్.వెంకట్రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్య ఆరాధనలు, సామూహిక పారాయణములు, అనంతరం వేదమంత్రోచ్చరణల మధ్య శ్రీనృసింహా జయంతి మహోత్సవాలలో భాగంగా సాయంత్రం అంకురారోపణం, హవనం నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని పరవాసుదేవుడిగా అలంకరింపజేసి గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ వేడుకలలో ఆలయ అదికారులు, భక్తులు పాల్గొన్నారు.

**-పాతగుట్ట ఆలయం నందు**

శ్రీపాత లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో సైతం నృసింహా జయంతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం స్వస్తివాచనం, విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. సాయంకాలం మృత్స్యంగ్రహణం, అంకురారోపణం, హవనం నిర్వహించారు. అదేవిధంగా పలు కళాకారుల బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.








ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## తడిచెత్త సంచులను పంపిణి చేసిన కమిషనర్

ఇల్లందుటౌన్, మే 9, ప్రభాతవార్త:



పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త కోసం సంచులను మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొడిచేత్తను సంచిలో వేసి వారంలో బుధవారం, శనివారం వార్డుకు వచ్చే మునిసిపల్ వాహనంలో వేయాలని సూచించారు. అదేవిదంగా తడి చెత్తను ప్రతి రోజు మునిసిపల్ వాహనంలో వేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తగా విభజించేందుకు అవగాహన కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సానిటరీ ఇన్స్పెక్టర్ లాలీయా, జవాన్లు, మహిళా సంఘాలు, వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన టాస్క్ ఫోర్స్..

**- నాణ్యమైన ఆహారాన్ని అందించాలి..**

ఇల్లందు, మే 9, ప్రభాతవార్త:



రోగులకు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని టాస్క్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ శశీ శ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తిరుపతి లు కోరారు. శుక్రవారం టాస్క్ ఫోర్స్ బృందం ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. రోగులకు అందించే ఆహార సేవలను బృందం తనిఖీ చేశారు. డెలివరీకి సంబంధించి వార్డులలోని రోగుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వార్డులు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా తనిఖీ చేశారు. మరింత మెరుగుదల కోసం డైట్ సూపర్‌వైజర్, కుక్‌కు పలు సూచనలు చేసి, డైట్ సూపర్‌వైజర్ పనితీరును ప్రశంసించారు. ఆహార సేవలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆర్ యంఓ డా. రామ్ నివాస్, సూపరింటెండెంట్ లకు సూచించారు. అన్ని వార్డులలో డైట్ పుస్తకాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జవాన్లకు మద్దతుగా ర్యాలీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట పట్టణంలో భారత జవాన్లకు మద్దతుగా యువకులు శుక్రవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందువులపై జరిగినటువంటి మారణకాండ కు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ఆర్మీ పాకిస్తాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాదుల మీద దాడులు చేస్తుందని, ఈ దాడులను పూర్తిగా సమర్థిస్తూ, హర్షిస్తున్నామని, మున్ముందు కూడా భారతదేశం అంటే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టాలని పాకిస్తాన్ దేశాన్ని పూర్తిగా తుడిచేయాలని ఆకాంక్షించారు. చనిపోయినటువంటి వీర జవాన్ కు నివాళులర్పిస్తూ పట్టణంలో భారీగా యువకులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంకు పూజలు

పాలకుర్తి, మే 9 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో ఇండియా పాకిస్తాన్ల మధ్య జరిగే యుద్ధంలో ఇండియా విజయం సాధించి, సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామీ దేవస్థానంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం వంతం కావాలని వేదమంత్రాలతో సంకల్పించారు. స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అర్చకులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతావని ప్రజలందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికులంతా ఆరోగ్యంగా ఉండి భారతావని సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశంలో ప్రజలంతా ఐక్యమత్యంతో సంఘీభావము తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

పాలకుర్తి, మే 9 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక గుడివాడ చౌరస్తాలో ఉన్న పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది. హనుమాన్ భక్తుల భజనలతో నృత్యాలతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అనంతరం పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, మాదంశెట్టి భాస్కర్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన ఖమ్మం సిఐలు

దమ్మపేట, మే 9 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం 1టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సిఐ మోహన్‌బాబులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల వారు ఇరువురు నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో దమ్మపేట మండలంలోని గండుగులపల్లి తుమ్మల నివాసంలో కలుసుకొని మంత్రి తుమ్మలకు మొక్కను అందజేశారు.

# మల్లాయిగూడెంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, మే 9 ప్రభాతవార్త:

మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ నీలిమ పాల్గొని ఆరు అంశాలైనటువంటి యూరియా వాడకం తగ్గించడం, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, రసీదులు భద్రపరచడం, చెట్లను నాటడం, పంట వైవిధ్దీకరణ, నీటిని ఆదా చేయడం మొద్కలైన అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కాగా పాల్గొన్నారు. కాగా ఎన్జీవో కార్యకర్తలు ప్రదర్శించినటువంటి రకరకాల దేశవాళీ విత్తనాలు, జీవామృతం, గానామృతం వంటి సేంద్రియ ఎరువులు, విత్తనాలను మట్టి ముద్దలతో తయారుచేసి పొలంలో చల్లడం వంటి కార్యక్రమాలు ఎక్కువ ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతంలో ముఖ్యమైన పంట అయినటువంటి ఆయిల్ పామ్ లో చేపట్టవలసిన నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతు సోదరులకు వివరించారు. అలాగే ఇంకుడు గుంతలు తవ్వకం, మునగ సాగు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పాల్గొన్నారు. దాదాపు 200 మంది రైతులు మహిళలు విద్యార్థులు పాల్గొనగా వాసన్ ఎన్జీవో సంస్థ పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలం ఏడిఏ రవికుమార్, ఏవో శివరాం ప్రసాద్, హెచ్ ఓ వేణుమాధవ్, ఏ ఈ ఓ షాకీరా, సతీష్, రవీందర్, సూరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# జూలూరు పీఏసీఎస్ సీఈఓని సస్పెండ్ చేసిన కలెక్టర్ హనుహనుమంతరావు

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



మండల పరిధిలోని జూలూరు గ్రామం అలీనగర్ పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నిర్లక్ష్యంగా ఉన్న సీఈఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం తేమ శాతం వచ్చిన తరువాత కూడా ధాన్యాన్ని కంట వేసి లోడింగ్ చేసి రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని సూచించారు. సీఈఓ ఇటీవల అలీనగర్ సెంటర్ ని ఇప్పటి వరకు వచ్చి చూడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు, ఇప్పటివరకు హమాలీలను కూడా ఏర్పాటు చేయలేదని రైతులు కలెక్టర్ దృష్టికి తేవడంతో చర్య తీసుకోవడం జరిగింది, జిల్లాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది రానివ్వమని సూచించారు డీసీవో ని జిల్లాలోని అన్ని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు ప్రతి సెంటర్ లో రైతులకు త్రాగునీరు మరియు రైతులు ఉండడానికి టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.






# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సామ్రాజ్యవ్యాద వ్యతిరేక దినం

దమ్మపేట, మే 9 ప్రభాతవార్త:

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫాసిజం సామ్రాజ్యవాదం వ్యతిరేక దినంను నిర్వహించారు. మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆనాడు సోవియట్ రష్యాలో విప్లవం విజయవంతం అయిన తర్వాత దాన్ని ఓడిరచడానికి ఆనాటి పాలకవర్గాలు పెట్టుబడిదారులు ఫాసిజాన్ని ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. స్టాలిన్ నాయకత్వాన రెండు కోట్ల మంది సోవియట్ యూనియన్ ప్రజలు సైన్యం కమ్యూనిస్ట్ కార్యకర్తలు ప్రాణాలు పణంగా పెట్టి ఫాసిజాన్ని ఓడిరచి జర్మనీ నగరానికి హిట్లర్ తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగరేసారని తెలిపారు. మనదేశంలో కూడా రైతులు కార్మికులు వారి సమస్యలపై పోరాడుతుంటే ఆ పోరాటాల మీద వారి హక్కుల మీద సదుపాయాల మీద పాలకుల దాడి అంతకంతకు అధికమవుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఫాసిస్ట్ ధోరణులకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని ప్రజలను చైతన్యం చేస్తూ శ్రామిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీను, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరంలో యోగాతో పాటు మాల్గుడి కథలు

అశ్వారావుపేట రూరల్, మే 9 ప్రభాతవార్త:

అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిరోజు యోగా తరగతులు నిర్వహించడంతో పాటు మాల్గుడి కథలు వినిపిస్తున్నారు. ఆర్‌కె నారాయణ రచించిన మాల్గుడి సిరీస్ కథలు అత్యంత సామాజిక స్పృహను కల్గిస్తాయి. దక్షిణ భారత దేశంలోని మాల్గుడి గ్రామం చుట్టూ అల్లుకున్న కథలు అక్కడి సామాజిక జీవన చిత్రాన్ని ప్రతిబింబిస్తాయి. విద్యార్థి జీవితంలో ఈ కథలను వింటే అక్కడి సామాజిక జీవన విధానం మనుషుల భావనలు తెలుస్తాయనే ఉద్దేశ్యంతో ఈ కథలు వినిపించడంవేవి శిబిరంలో షెడ్యూల్ గా రూపొందించారు. ప్రతిరోజు విద్యార్థులకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా ఈ కథలను వినిపించి అనంతరం విద్యార్థుల మధ్య చర్చపెడుతున్నారు. ప్రతీరోజు యోగా చేయించడంతో పాటు మాల్గుడి కథలు తమకు ఎంతగానో ఉపయోగంగా ఉన్నాయని విద్యార్థులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, మే 9 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క నేడు అనగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో పర్యటించనున్నారు. వాస్తవానికి నియోజకవర్గంలో చంద్రుగొండ మండలంలో జరగాల్సిన పర్యటన కొన్ని అనివార్య కారణాల వల్ల సభను అశ్వారావుపేట సమీప పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈక్రమంలో సభకు ఒక్కరోజు మాత్రమే సమయం ఉన్నందున ఎమ్మెల్యే జారె సభా ప్రాంగణానికి చేరుకొని జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చి సమర్థవంతంగా కార్యక్రమం నిర్వహించేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డెర సంక్షేమ సంఘం నేతలు

**కామేపల్లి, మే 9 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల వెంకయ్య మనవరాలు బత్తుల భద్రయ్య చిన్నమ్మాయి కుమార్తె కావ్య,ప్రవీణ్ కుమార్ నూతన దంపతులను అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య,మండల అధ్య క్షులు రాయల వీరన్న,ఉపాధ్య క్షులు చల్లా వీరన్న,యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య శుక్రవారం ఆశీర్వదించారు. కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వారు వధూవరులను ఆశీర్వదించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో రాయల కోటేశ్వరరావు, బత్తుల తిరపయ్య, బత్తుల వెంకన్న, బత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో బిజెపి మండల కమిటీ సమావేశం

**- మండల అధ్యక్షుడు జర్పల రామారావు**

**కామేపల్లి, మే 9 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల బీజేపీ కమి టీ ఆధ్వర్యంలో శనివారం ఉ దయం 11 గంటలకు వన్ నేష న్ వన్ ఇండియా పై మండల కేంద్రమైన కామేపల్లి లో సమా వేశం నిర్వహిస్తున్నట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జర్ప ల రామారావు శుక్రవారం తెలి పారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మం డల కమిటీ సభ్యులు సకాలం లో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తాళ్లగూడెం రామ్ రెడ్డి నగర్‌లో మంచినీటి హ్యాండ్ బోరుకు మరమ్మతులు

**కామేపల్లి, మే 9 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం తాళ్లగూ డెం గ్రామంలో రామ్ రెడ్డి వెంక ట్ రెడ్డి కాలనీలో మంచి నీటి హ్యాండ్ పంపుకు పంచాయతీ కార్యదర్శి విజయ్, మాజీ ఎంపీ టీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆ ధ్వర్యంలో శుక్రవారం మరమ్మ త్తు పనులు నిర్వహించారు. బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీ నారాయణ, మల్టీపర్పస్ వర్కర్ పెరుగు వెంకటేశ్వర్లు, స్థానిక యువకులు, పంచాయి తీ సిబ్బంది తదితరులు ఈ రిపేరు పనుల్లో పాల్గొన్నారు.

## వైరా ఎస్సైగా రామారావు



**వైరా, మే09, ప్రభాతవార్త:**

వైరా ఎస్సైసగా రామారావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు వైరా ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన వంశీకృష్ణ భాగ్యరాజ్ ఖమ్మ హెడ్‌క్వార్టర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రామారావు నేడు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలి

**- ఆపరేషన్ సింధూర్‌కు సంపూర్ణ మద్దతు**

**- జిల్లా అంబేద్కర్ కో కన్వీనర్ నిర్మల**

**కారేపల్లి మే 9 ప్రభాతవార్త :**



అమాయక ప్రజలను వెంటాడి చంపిన ఉగ్రవాదులను మట్టు పెట్టాలని ఉగ్రవాదాన్న సమూలంగా నిర్మూలించాలని బిఆర్ అంబేద్కర్ జిల్లా కో కన్వీనర్ పప్పుల నిర్మల అన్నారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ ఉగ్రవాదులపై కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సింధూరకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. మతోన్మాదులకు చరమగీతం పాడే రోజు దగ్గరకు వచ్చిందన్నారు. ఉగ్రవాదం చాలా ప్రమాదమని మెజారిటీ, మైనారిటీ ఏ ఉగ్రవాదమైన నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలని పేర్కొన్నారు. ఎలాంటి జననష్టం, అమాయక పౌరులు మరణించకుండా భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై జరిపిన దాడి అద్భుతమైన దని దీనికి భారత ప్రజలందరూ మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. భారతదేశం మతసామరస్యానికి నిలయమని ఆ మతసామరస్యాన్ని చెడగొట్టే విధంగా ఉగ్రవాదం వ్యవహరిస్తున్నదని భారత ప్రజలు, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన భారత పౌరులకు జోహార్లు తెలియజేస్తూ భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ తెలియజేస్తున్నామని అన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం అభివృద్ధికి వ్యతిరేకమైనవని అనైక్యతను పెంచి పోషిస్తుందని, ప్రజలను విభజించి ఉన్మాదాన్ని రెచ్చగొట్టి మూఢనమ్మకాలు, అరాచకం ప్రభలేలా చేస్తుందని శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా దీన్ని ఎదుర్కొనాలన్నారు. ఈ సమావేశంలో మహిళ నాయకురాలు చాందిని తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవం

**- ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**కామేపల్లి, మే 9 ప్రభాతవార్త:**



కామేపల్లి లో ముత్యాలమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవా న్ని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తు లు తమ గ్రామం సస్యశ్యామ లంగా, సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకు న్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్ర మంలో మహంకాలి రామ నరసయ్య గుప్తా, ఎర్ర తిరుప తిరావు, నాగుబండి హనుమం తరావు, మహంకాళి వినయ్ కుమార్, డాక్టర్ పూజల శివ కృష్ణ, వినయ్ కుమార్, మోసం కృష్ణ మూర్తి, మోసం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కామ్రేడ్ మధుసూదన్ రావు స్తూపం నిర్మాణాన్ని పరిశీలించిన సిపిఎం నేతలు

**కొణిజర్ల మే 09 ప్రభాతవార్త:**



వైరా నియోజకవర్గంలో సిపిఎం నిర్మాణం చేసిన కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు సంక్రాంతి మధుసూదన్ రావు ఈనెల 11న సంస్మరణ సభ తో పాటు భారీ స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని , లాలాపురం స్థూపం నిర్మాణం పనులను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి చింతనపు చలపతిరావు సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు లు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు, జిల్లాలో గొప్ప నాయకుడు గుర్తుగా స్థూపం నిర్మాణం జరుగుతుందని, ఈనెల 11న జరుగు స్తూపావిష్కరణ, సంస్మరణ సభ భారీ సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు, సంస్మరణ సభలో సిపిఎం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు, కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ నాయకులు, సంక్రాంతి నరసయ్య, మాజీ సర్పంచ్ సంక్రాంతి చంద్రశేఖర్ రావు,,అనుములు రామారావు, సంక్రాంతి పురుషోత్తరావు, సంక్రాంతి సుబ్బయ్య,పాషా, సంక్రాంతి మధుసూదన్ రావు కుమారుడు, సంక్రాంతి రవికుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు, అనంతరం సిపిఎం నేతలు ఈ మధ్యకాలంలో మృతి చెందిన సిపిఎం సభ్యుడు సంక్రాంతి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టలు ప్రారంభం

**కారేపల్లి మే 9 ప్రభాతవార్త :**


మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల వెంకట సాయి నగర్ లో శుక్రవారం బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి అభయ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్టలకు సంబంధించి పూజలు ప్రారంభమయ్యాయి... ఈనెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు.. ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నారు మొదటి రోజైన నేడు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందావత్తు లక్ష్మణ్, కల్తీ భాస్కర్, కమిటీ సభ్యులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈనెల 11వ తేదీన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని 12వ తేదీన గ్రామదేవతలకు బోనాల సమర్పణ తో ప్రతిష్ట ఉత్సవాలు ముస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు.



# సింగరేణిలో స్కిల్ డెవలప్మెంట్ పై నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ...

**సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త :**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ యువ నున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారని కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి నరసింహారావు శుక్రవారం పత్రికలకు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారని పిఓ తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్ సహకారంతో మొత్తం 8 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని ఇందులో డ్రైవాల్ ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్ విద్యార్హత ఐటిఐ (డ్రాఫ్ట్స్ మెన్, సివిల్) 2డిప్లమా, (సివిల్) వెల్డింగ్ ఫాబ్రికేషన్ టెక్నీషియన్ విద్యార్హత ఐటిఐ (ట్రేడ్స్ మెన్ (వెల్డర్/ఫిట్టర్/ఎలక్ట్రిషన్)3. ఆటోమొబైల్స్ టూ వీలర్ టెక్నీషియన్ విద్యార్హత ఐటిఐ (మోటర్/డీజిల్ మెకానిక్) 4. ఎక్స్‌వేటర్ ఆపరేటర్ విద్యార్హత డిప్లమా/ఐటిఐ5. ఫుడ్ బివరేజ్ సర్వీస్ అసిస్టెంట్ విద్యార్హత ఇంటర్ పాస్ 6. ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ విద్యార్హత గ్రాడ్యుయేట్ గర్ల్స్ 7. ఫీల్డ్ టెక్నీషియన్ ఎయిర్ కండీషన్ విద్యార్హత ఐటిఐ/డిప్లమా8. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ టెక్నీషియన్ విద్యార్హత ఐటిఐ (ఎలక్ట్రిషన్) పై తెలిపిన కోర్సులకు దరఖాస్తులను కోరడమైనది నీ పీవో నరసింహారావు తెలిపారు. కోర్స్ ల కాలపరిమితి ఒక్క నెల, రెండు నెలల వరకు వారి ఎంచుకున్న కోర్సు బట్టి ఆన్ జాబ్ ట్రైనింగ్ ఇవ్వబడునని తెలియజేశారు. ఒక్కొక్క బ్యాచ్ కు 30 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 28 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువతి, యువకులు తమ దరఖాస్తులను 31.05.2025 లోపు వారి దరఖాస్తుల తో పాటు మూడు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యా అర్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (యం.వి.టి.సి) లెద కిష్టారం ఓసిపిలో వీటీసీ కార్యాలయం నందు సమర్పించలని తెలియజేశారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మొబైల్ నెంబర్స 9866117145 (కొత్తగూడెం)/9849411052(సత్తుపల్లి) ను సంప్రదించగలరు. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి పరిసరప్రాంతాల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రాజెక్టు అధికారి నరసింహారావులు తెలియజేశారు.



# యాదగిరీషుడిని దర్శించుకోనున్న ప్రపంచ సుందరీమణులు

## -మిస్ వరల్డ్ రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా యంత్రాంగం

**యాదగిరిగుట్ట మే 9 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి ఈనెల 15వ తారీకు మిస్ వరల్డ్ ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి ఆకాంక్ష్ యాదవ్, యాదగిరిగుట్ట ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు, గురువారం సందర్శించి ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా చేపట్టబోయే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు మిస్ వరల్డ్ ప్రపంచ సుందరీమణులు పదిమంది రానున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. గుట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ దీపాలతో



అందంగా తీర్చిదిద్దాలని అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించాలి అన్నారు. ఈ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఫోటోల రూపంలో వీడియోలో రూపంలో వాట్సాప్ ద్వారా తనకు పంపించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏసీపీలు, జిల్లా అధికారులు, ఆలయ అధికారులు మున్సిపల్ కమిషనర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రపంచ సుందరీమణుల రాక ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## -యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:**

ప్రతిష్టాత్మకమైన ప్రాంతమైన భూదాన్ పోచంపల్లికి ఈనెల 15న ప్రపంచ సుందరామణులు రాక కోసం పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. మున్సిపల్ కేంద్రంలోని టూరిజం పార్క్ లో శుక్రవారం కలెక్టర్ హనుమంతరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేనేత వస్త్రాలకు నిలయమైన పోచంపల్లి కి ఈనెల 15న ప్రపంచ సుందరీమణులు రాక కోసం అన్ని ఏర్పాట్లను



పర్యవేక్షిస్తున్నామని దాదాపు 25 మంది సుందరీమణులు రావడం జరుగుతుందని వారి రాక కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్ట్ గేలరీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ,డి సీపీ అక్షాంశ్ యాదవ్, క్రైమ్ డీసీపీ అరవింద్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, స్టేట్ టూరిజం జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి, అడిషనల్ డీసీపీ లక్ష్మినారాయణ, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులు...

## - టీయూడబ్ల్యూజే వినతిపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి హామీ

**సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను జారీ చేసేందుకు సత్వర చర్యలు చేపడతామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తం కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. దీనస్థితిలో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డులను అందించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ శుక్రవారం నాడు మంత్రిని కోరారు. గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టులకు తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

---

# మే 20నజరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

## - సిపిఐ దండు

**సత్తుపల్లి మే 9 ప్రభాతవార్త :**



కార్మికుల హక్కులు చట్టాలు రక్షణ కోసం రైతులు వ్యవసాయ కూలీల పరిరక్షణ కోసం వ్యవసాయ రంగ రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో శుక్రవారం జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు హక్కులను చట్టాలను హరించివేసి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాల్ రాసేందుకు ప్రయత్నం చేస్తుందని అదేవిధంగా వ్యవసాయ కూలీల కోసం ఇచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కుదించి 12 కోట్లు పని దినాలకు గాను 6 కోట్లకు కుదించిందని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగిస్తుందని విమర్శించారు. అదేవిధంగా రైతులను వ్యవసాయ రంగాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చారని అట్టి చట్టాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు సాగిస్తుందని దీనికి వ్యతిరేకంగా రైతులు కార్మికులు, వ్యవసాయ కూలీలు పేదలు ఐక్యమై దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని దండు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు రాహేలు మరియమ్మ రాధమ్మ సత్యనారాయణ ప్రసాదు వెంకటేశ్వర్లు రాము రజిని తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మధుకాన్ యాజమాన్యానికి ప్రజా సంఘాల సమ్మె నోటీస్

**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**

ఈనెల 20 న జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కూలీ సంఘం, ఉమెన్స్ వర్కర్స్, స్కీమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ యాజమాన్యానికి శుక్రవారం సిఐటియు, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరుకు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నరసింహారావు, సిఐటియు మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక, రైతు, కూలీ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20వ తేదీన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాలు కార్మికులు, రైతులు, కూలీలు, ఇతర ప్రజానీకం హక్కుల రక్షణ కోసం 42 చట్టాలను చేశాయన్నారు. తద్వారా నేడు ఆయా చట్టాల ద్వారా అనేక ఫలితాలను ప్రజలు పొందుతున్నారన్నారు. ప్రజలు పోరాడి సాధించిన 42 చట్టాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు మేలు చేసేందుకు కుట్ర చేసిందని మండిపడ్డారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 10 నుండి 12 గంటలపాటు వెట్టిచాకిరి



చేయించుకుని పరిశ్రమల యాజమాన్యాలైన పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను పూర్తిగా తగ్గించిందని, తెలంగాణ రాష్ట్రానికి కేవలం 6 కోట్ల పని దినాలు మాత్రమే కేటాయించడం పేదల పొట్ట కొట్టడమేనన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక, రైతు, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన భారత్ బందులో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని, అందుకు పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రాసాల నవీన్, వాసంశెట్టి నరసయ్య, ఇంటూరి అశోక్, పోట్ల భాస్కరరావు, అడపాల రమణ, గురుజాల ఉపేందర్ రావు, పుసులూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు ఆలయ అభివృద్ధికి రామా శ్రీను వితరణ..

**- రూ.2లక్షల వ్యయంతో దేవాలయం అభివృద్ధికి సాయం**

**- నాగేంద్రస్వామి పుట్టవద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**కూసుమంచి, మే 9 (ప్రభాతవార్త) :**

చిన్న తిరుపతిగా పేరుగాంచిన జీళ్ళచెరువు శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ప్రముఖ వ్యాపారవేత్తలు నాగండ్ల వెంకటేశ్వరరావు, బైరిశెట్టి రమేష్ కలిసి రూ.2లక్షలను వితరణ చేశారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి, లక్ష్మీనారాయణ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రామా శ్రీను ను కలిసి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా, వెంటనే స్పందించిన రామా శ్రీను, వారి మిత్రులు దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం దేవాలయంకు వచ్చిన రామా శ్రీనివాస్, వారి స్నేహితులు ఆలయం పరిధిలోని నాగేంద్రస్వామి పుట్టవద్ద అభివృద్ధి పనులు చేస్తామని హామీనిచ్చారు. ఈ మేరకు శుక్రవారం దేవాలయం ఆవరణలోని నాగేంద్రస్వామి పుట్టవద్ద స్లాబ్ నిర్మాణానికి, సమీప ప్రాంతం అభివృద్ధి పనులకు రామా శ్రీనివాస్, వారి స్నేహితులు నాగండ్ల వెంకటేశ్వర్లు, బైరిశెట్టి రమేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేయగా, చైర్మన్ భర్త లక్ష్మీనారాయణ, దేవాలయం జూనియర్ అసిస్టెంట్ మురళి వారిని ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ మా చిన్ననాటి నుంచి జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను దర్శనం చేస్తూ, ఆ దేవుని పేరుతో ఎదిగామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన వంతుగా నా స్నేహితులతో కలిసి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ లో కూడా దేవాలయం అభివృద్ధికి సహకరిస్తామని హామీనిచ్చారు. దేవాలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి సహకరిస్తున్న రామా శ్రీనివాస్ కి, వారి స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, ఆలయ డైరెక్టర్ బాలబోయిన శ్రీనివాస్, గ్రామస్తులు వేముల యాదగిరి, చిన్నపొంగు శ్రీను, అర్చకులు రాధాకృష్ణ చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు ఘన సన్మానం..

**కూసుమంచి, మే 9 (ప్రభాతవార్త) :**




గోరీలపాడు తండాలో భారత జవాన్లుగా పనిచేస్తున్న బానోతు భాస్కర్, తేజావత్ రమేష్ నెల రోజులు సెలవు తీసుకొని గ్రామానికి వచ్చారు. గురువారం నుంచి జరుగుతున్న భారత్, పాకిస్థాన్ యుద్ధం వలన ఈ జవాన్లకు కేంద్ర ప్రభుత్వం సెలవును రద్దు చేసింది. రేపు ఉదయం వీరు తిరిగి తమ విధులలో చేరటానికి బయలుదేరి పోతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన గోరీలపాడు తండా గ్రామవాసులు ఆ ఇద్దరు జవాన్లను పాఠశాల ఆవరణలో వాళ్లకు శాలువతో సన్మానం చేసి, ధైర్యం చెప్పారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ భరత భూమికి రక్షణ కల్పించడంలో మన గ్రామం నుంచి భారత సైన్యంలో పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు. దేశమును కాపాడటానికి మీ సాయశక్తులా కృషి చేసి ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరీలపాడు తండా గ్రామపంచాయతీ అభివృద్ధి సహకార సంఘం చైర్మన్ బాణోత్ బాసునాయక్, అధ్యక్షులు తేజావత్ రామకోటి, ప్రధాన కార్యదర్శి బానోత్ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు బాబు నాయక్, లచ్చిరెడ్డి నాయక్, శ్రీను నాయక్, రవిరాథోడ్, జీవన్ నాయక్, బాబు, కుమార్, గుట్ట, రవి, ఉద్యోగ సంఘాల నాయకులు తేజావత్ భాస్కర్, మల్ల, వెంకన్న, ఉపేందర్, వెలుగుశ్రీను, విజయ్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కూసుమంచి, మే 9 (ప్రభాతవార్త) :**

గైగోళ్లపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో లైన్లకింద చెట్లు నరికే కార్యక్రమం ఉన్న కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ తావుర్యా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా నర్సింహుల గూడెం సబ్ స్టేషన్ పరిధిలోని గైగోళ్లపల్లి, ఉడతలగూడెం, పురియాతండా గ్రామాలలో ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**జీళ్ళచెరువు సబ్ స్టేషన్ పరిధిలో..**

శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులకు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు జీళ్ళచెరువు సబ్ స్టేషన్ మరమత్తుల (రిపేర్) కారణంగా ఈ గ్రామాలలో జీళ్ళ చెరువు నేలపట్ల, గోపాలరావుపేట, మునిగేపల్లి, అగ్రహారం, వాటర్ గ్రిడ్ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు, రైతు సోదరులు గమనించి సహకరించాలని కోరారు.




# నెల నెలా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎన్జీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు**

**నేలకొండపల్లి, మే 9 ప్రభాతవార్త:**



ఈనెల 11వ తేదీన సిపియం సీనియర్ నాయకులు స్వర్గీయ నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు జరుగనున్న 29వ నెల నెలా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్ రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు, మూడు రోజులు ముందుగానే చేయించుకుని రిపోర్టులు తీసుకొని వైద్య శిబిరానికి రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని గత 28 నెలలుగా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు ఈ క్రింద సెల్ నెంబర్లు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించవలాన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్‌కు మాతృవియోగం

**- నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ బాధ్యులు**

**కూసుమంచి, మే 9 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బోనగిరి లక్ష్మీనరసింహారావు మాతృమూర్తి వెంకటవీరమ్మ శుక్రవారం మరణించగా, కూసుమంచి ప్రెస్ క్లబ్ బాధ్యులు వెంకటవీరమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా నరసింహారావు కుటుంబానికి ధైర్యం చెప్పారు. మండల విలేకరులు పెండ్ర అంజయ్య, రాం బ్రహ్మం, గోవిందరెడ్డి, వేముల జనార్ధన్ రావు, కొండా శ్రీనివాసరావు, నాగార్జున్, జిల్లపల్లి వెంకట్, కొలికపొంగు సతీష్, గరిణె నాగేశ్వరావు పాల్గొని ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి, మనోధైర్యాన్ని కల్పించారు.




# పిల్లర్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా శుభ్రం చేయాలి**
**-సీతారామ కాలువల ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలి**
**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ములకలపల్లి, మే 9, ప్రభాతవార్త :**
మండలం లోని సీతారామ ఎత్తిపోతల పథకం అక్విడెక్ట్ ( సూపర్ ప్యాసేజ్ ) కూలిన పిల్లర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పూసుగూడెం నుంచి కమలాపురం పంప్ హౌస్ కు వెళ్లే కాలువ మార్గంలో 48.3 కి. మీ. వద్ద సమీప గుట్టపై నుంచి వచ్చే నీళ్ల కాలువలోకి బదులుగా బయటకు వెళ్లేలా అక్విడెక్ట్ మొత్తం నాలుగు పిల్లర్లతో నిర్మించగా ఒక పిల్లర్ గత నెలలో కూలింది, కూలిన స్థానంలో కొత్త పిల్లర్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అశ్వరావు పేట శాసనసభ్యులు నారాయణ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం నాటికి పిల్లర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ 15 నాటికి కెనాల్ లో నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా ఉన్న గడ్డి, చెట్లను మరియు చెత్తను శుభ్రం చేయాలని, వర్షాకాలం గోదావరికి నీటి ప్రవాహం రాగానే సీతారామ ఎత్తిపోతల ద్వారా సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేయాలని, అప్పుడు నీటి ప్రవాహానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కెనాల్ ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం నాటికి సీతారామ కాలువలో ఉన్న మరమ్మత్తులు, మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. సీతారామ కెనాల్ ద్వారా ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. వచ్చే వర్షాకాలం సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న, మధ్యతరహ చెరువులు మరియు ప్రాజెక్టులను నింపడానికి సన్నద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగ లక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయ లక్ష్మి మ రియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు ఎస్పీ ఎదుట లొంగుబాటు

**కొత్తగూడెం క్రైం, మే 9 - ప్రభాతవార్త:**



నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటా లియన్, సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్మలమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 38 మంది ఆవోయిస్టు సభ్యులు ముగ్గురు మహిళా సభ్యులతో పాటు పార్టీ మెంబర్లు 2, మిలీషియా మెంబర్లు 16, వీసీఎంస్ 7, కేఏఎంఎస్ మెంబర్లు 6, సీఎన్ఎం 3, జీఆర్డీలు 4లు ఎస్పీ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలపై ఆకర్షితులై వివిద క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధానాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతంది.

**- అరెస్టు అయిన వారి వివరాలు...**

చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన సోడి జెఓగా అలియాస్ మనోజ్, నాగపూజ, మడకం మడుమ, మడకం హిడ్మ, సోయం వాగా, ఉన్నం అశోక్, సున్నం గణేష్, మడివి ముకరం, మడవి గంగా, మడకం మంగ్డు, కల్మ దున్నేష్, మడివి మూయ, కోవాసి ఐతా, ముసాకి లక్మా, సోడి ముడ, కట్టం రమేష్, కల్మ దేవేంద్ర, ప్రఆయం సతీష్, మడవి దేవే, సోడి మాసే, సోయం సోని, సోయం హడం, సోడి పండు, పోడియం లక్మా ,కల్మ దేవా, పోడియం ముడా, కల్మ గంగి, గొంచె రానూ, కట్టం రాము, పోడియం భరత్, ప్రఓడియం భరత్, పోడియం సలమ్ము, మడకం హుగి, కల్మ హుగి, కల్మ దేవా, మడకం మల్లా, కల్మ దులా, మడకం దేవా, హెల్మ రమేష్, మవిడి ముక ఉన్నారు.



## జిల్లాలోని ప్రభుత్వరంగ, ప్రైవేట్ పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలి

**- భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధవాతావరణ నేపథ్యంలో జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల భద్రతాధికారులతో సమావేశం**
**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 9 - ప్రభాతవార్త:**
ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల భద్రతాధికారులతో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భారత్‌పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు మరియు భద్రతాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అశ్వాపురం భారజల ఉత్పత్తి కేంద్రం,సారపాక ఐటీసీ, కేటీపీఎస్, బీటీపీఎస్, ఎన్ఎండీసీ లిమిటెడ్



కంపెనీల భద్రతాధికారులు, సంబంధిత పోలీసు అధికారులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలు, కంపెనీలలో ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న నియమ నిబంధనలను పాటిస్తూ దానికనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అలారం సిస్టమ్ విధానాన్ని తమ కంపెనీల ఉద్యోగులకు, వారి కుటుంబాలకు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా ప్రాక్టీస్ చేయాలని తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రతి ప్రదేశంలో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల, కంపెనీల ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఇతర వ్యక్తులు లోనికి ప్రవేశించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా దొంగతనాలు జరగకుండా తమ వంతు నిఘా ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. తమ తమ పరిసర ప్రాంతాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. నిషేదిత మావోయిస్టుల కార్యకలాపాల పట్ల కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీల వద్ద గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. అత్యవసర సమయంలో ప్రజలు పాటించాల్సిన విషయాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో భారజల కేంద్రం కమాండెంట్ అమిత్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, ఐటీసీ సెక్యూరిటీ ఆఫీసర్ మనీష్ శర్మ, కేటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, బీటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తలసేమియా వ్యాధిస్తుగ్రస్తులకు పండ్లు దుస్తులు పంపిణీ

**-పంపిణీ చేసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ**




**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో శుక్రవారం తలసేమియా వ్యాధి రక్త హీనతతో బాధపడుతున్న పలువురు రోగులకు ఉచితంగా పండ్లు, నూతన దుస్తులు అందించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ... తలసేమియా వ్యాధి తీవ్రమైన రక్తహీనత పుట్టుకతో జీన్స్ ద్వారా తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని, సంవత్సరానికి మన దేశంలో 15వేల మంది తలసేమియా రక్తహీనత వ్యాధితో జన్మిస్తున్నారని అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపతున్న వారికి ప్రతి 21 రోజులకు రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉందని, ప్రజలందరూ రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఈ వ్యాధిని నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, వాచ్పిఎల్సి రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధి నిర్ధారించవచ్చని, ఈ వ్యాదిని నిర్ధారించుటకు కావలిసిన పరికరాలను ఐటిసి బిపిఎల్ పిఎస్ పిడి వారు అందించారని, వారి సహకారంతో ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున ప్రజలు సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ బృహత్కర కార్యానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పూర్తి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.